https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 సంచిక : 315 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | శుక్రవారం, సెప్టెంబర్,18, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-

## ప్రధాని మోదీ నిర్ణయాలతో మరింత అభివృద్ధి చెందనున్న భారత్: సీఎం చంద్రబాబు

వారణాసి, సెప్టెంబర్ 17: భారతదేశాన్ని అభివృద్ధి దిశగా ప్రధాని నరేంద్ర మోదీ తీసుకెళ్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రధాని నిర్ణయాలతో 25 ఏళ్లలో భారత్ మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం వారణాసిలో నిర్వహించిన వారణాసి – వాద్ నగర్ సంకల్ప్ యాత్రలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీని చూసి దేశం గర్వపడుతోందని అన్నారు.ప్రధాని మోదీ జన్మదినాన్ని సెలబ్రేట్ చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆయనకు వారణాసి కర్మ భూమి అని అభివర్ణించారు. మోదీని వారణాసి ప్రజలు వరుసగా మూడుసార్లు పార్లమెంట్‌కు పంపారని గుర్తు చేశారు. ఆయన పాలనలో దేశంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వివరించారు. జాతి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం నేడు. ఈ సందర్భంగా గురువారం వారణాసి – వాద్ నగర్ సేవా సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో సీఎం



చంద్రబాబుతోపాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, పంకజ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సీఎం చంద్రబాబుపాటు వీరంతా వారణాసిలోకి శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో వీరంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు.

## ఆర్థిక వృద్ధిలో రికార్డ్.. సెమీకండక్టర్ రంగంలో దూకుడు..

### భారత్‌పై ప్రపంచానికి విశ్వాసం పెరుగుతోంది: ప్రధాని మోదీ

- సెమీకాన్ ఇండియా 2026ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- భారత్ ఆర్థిక వృద్ధి, ప్రపంచ విశ్వాసానికి సెమీకండక్టర్ల రంగం నిదర్శనమని వ్యాఖ్య
- ప్రపంచమంతా భారత చిప్స్ వెళతాయని ధీమా వ్యక్తం చేసిన మోదీ
- సెమీకాన్ 2.0 కింద 200 చిప్-డిజైన్ స్టార్టప్‌లకు మద్దతిస్తామని వెల్లడి
- నాలుగేళ్లలోనే 70,000 మంది డిజైన్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చామన్న అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,17:**ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దేశంపై అంతర్జాతీయ విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్, ఫిన్‌టెక్, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాల్లో చోటుచేసుకుంటున్న అభివృద్ధి దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గురువారం సెమీకాన్ ఇండియా 2026 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ప్రపంచం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, ఇటీవలి త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. ఇది మన ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతను చూపుతోంది. గడిచిన 15 రోజుల్లో జరిగిన పరిణామాలే దీనికి ఉదాహరణ" అని తెలిపారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపై చర్చ జరిగిందని, అలాగే దేశవ్యాప్తంగా దాదాపు 3,000 కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. ఈ కారిడార్లు దేశంలో సరుకు రవాణాను వేగవంతం చేసి, లాజిస్టిక్స్ రంగాన్ని మెరుగుపరచడమే కాకుండా తయారీ రంగానికి కొత్త ఊపు ఇస్తాయని వివరించారు. సెమీకండక్టర్ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. "భారత చిప్ పరిశ్రమ వేగంగా పుంజుకుంటోంది. త్వరలోనే 'భారత్ చిప్స్ ప్రపంచానికి వెళ్తాయి' అన్నది వాస్తవరూపం దాల్చనుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవలే ఒక ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ భారత్‌కు సావరిన్ రేటింగ్ అప్‌గ్రేడ్ ఇవ్వడం కూడా భారత ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.భారత్ అధ్యక్షతన జరిగిన బ్రిక్స్ సదస్సులో ఏకాభిప్రాయంతో న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం కూడా అంతర్జాతీయంగా మన దేశానికి ఉన్న ఆమోదాన్ని స్పష్టం చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఎలక్ట్రానిక్స్,



ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 'సెమీకాన్ 2.0' కార్యక్రమం ద్వారా దేశంలో సెమీకండక్టర్ల పర్యావరణ వ్యవస్థను ఆరు కీలక స్తంభాలపై నిర్మిస్తున్నామని తెలిపారు. చిప్ డిజైన్, యంత్రాలు–ముడి పదార్థాలు, ఫ్యాబ్‌లు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, నైపుణ్యాభివృద్ధి ఇందులోభాగమని వివరించారు. సెమీకండక్టర్ కార్యక్ర మంలో భాగంగా తొలి దశలో 105కు పైగా స్టార్టప్‌లు పాల్గొన్నాయని, వాటిలో 20 స్టార్టప్‌లు వెంచర్ క్యాపిటల్ ఫండింగ్ ద్వారా రూ.800 కోట్ల నిధులను సమీకరించాయని మంత్రి వెల్లడించారు. సెమీకాన్ 2.0 కింద కనీసం 200 చిప్–డిజైన్ స్టార్టప్‌లు, కంపెనీలకు మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.పదేళ్లలో 85,000 మంది డిజైన్ ఇంజనీర్లను తయారు చేయాలని లక్ష్యం పెట్టుకోగా, కేవలం నాలుగేళ్లలోనే 70,000 మందికి శిక్షణ పూర్తి చేశామని ఆయన సగర్వంగా ప్రకటించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 400కు పైగా యూనివర్సిటీలకు ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ (ఈడీఏ) టూల్స్ అందుబాటులో ఉన్నాయని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూములపై యాక్షన్ లోకి రెవెన్యూ టీమ్.. త్వరలోకేసీఆర్ కు నోటీసులు!

**హైదరాబాద్,సెప్టెంబర్,17:**తెలంగాణ పాలిటిక్స్ లో కేసీఆర్ ఫామ్ హౌస్ భూముల వ్యవహారం పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఈ భూములపై నెల రోజుల్లో లెక్కలు తేల్చాని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా స్ట్రిక్ట్ ఆర్డర్స్ ఇచ్చిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. మర్కుక్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు పాత రికార్డులను వెలికితీసి పరిశీలిస్తున్నారు. కలెక్టరేట్ నుంచి ఏడీ సుదర్శన్ మర్కుక్ చేరుకోగా.. ఆర్డీవో చంద్రకళ కూడా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇదే వ్యవహారంపై త్వరలో కేసీఆర్?కు నోటీసులు ఇచ్చే యోచనలో రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఎర్రవల్లి, వెంకటపూర్ పరిధిలోని భూముల వ్యవహారం స్టేట్ పాలిటిక్స్ లో చర్చనీయాంశంగా మారింది. మర్కుక్ తహశీల్దార్ కార్యాలయంలోని పాత ఫైల్స్‌ను అధికారులు పరిశీలిస్తున్నారు. ఎర్రవల్లి, వెంకటపూర్, వరదరాజ్‌పూర్ గ్రామాలకు సంబంధించిన సర్వే నంబర్లు, భూముల



రికార్డులను పరిశీలిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ భూములు, పట్టా భూములకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

## సర్దార్ పటేల్‌కు నిజమైన నివాళి అదే..

### విమోచన దినోత్సవంలో ఉపరాష్ట్రపతి కీలక వ్యాఖ్యలు..!

**హైదరాబాద్,సెప్టెంబర్,17:**హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ఇక్కడ ఉండటం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ అన్నారు. హైదరాబాద్ సంస్థానం విమోచన, భారతదేశంలో విలీనం కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ విమోచన పోరాటంలోని మరుగునపడిన వీరుల కథలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఈ పోరాటం కేవలం ప్రభుత్వాలు లేదా ప్రముఖ నాయకులకు సంబంధించినది కాదని.. ఇది ప్రజా ఉద్యమమని అన్నారు. విద్యార్థులు, మేధావులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ కార్యకర్తలు, రైతులు, సామాన్య ప్రజలు ఇందులో పాల్గొన్నారని గుర్తుచేశారు. అనేక మంది జైలు శిక్షలు, హింస, వ్యక్తిగత ఇబ్బందులను ఎదుర్కొన్నారని తెలిపారు. రాంజీ గోండ్, తుర్రేబాజ్ ఖాన్, కొమురం భీమ్ తదితర వీరుల త్యాగాలను జాతీయ స్మృతిలో గుర్తుంచుకోవాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. చరిత్రను కేవలం ప్రభుత్వ కార్యాలయాలు లేదా ప్రముఖ నాయకులు మాత్రమే నిర్మించరని.. సామాన్య ప్రజల త్యాగాలు కూడా చరిత్రను నిర్మిస్తాయని అన్నారు.స్వతంత్ర భారతదేశ ఏకీకరణలో భారతరత్న సర్దార్ వల్లభభాయ్



పటేల్ కీలక పాత్ర పోషించారని రాధాకృష్ణన్ అన్నారు. బలమైన, ఏకీకృత భారతదేశానికి పటేల్ దృఢమైన పునాది వేశారని పేర్కొన్నారు. అసాధ్యంగా కనిపించిన హైదరాబాద్ ఏకీకరణను ఆయన సుసాధ్యం చేశారని కొనియాడారు. హైదరాబాద్ ప్రజలు రజాకార్లకు వ్యతిరేకంగా చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి అపారమని అన్నారు. హైదరాబాద్ విమోచన పోరాటంలో పాల్గొన్న యోధులకు, సర్దార్ పటేల్‌కు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు.తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ తదితర ప్రాంతాల్లో నక్సలిజాన్ని ఎదుర్కొనడంలో కేంద్ర బలగాలు కీలకంగా పనిచేశాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్‌లో లంచం బాగోతం..

### ఏసీబీకి అడ్డంగా దొరికిన కీసర సీఐ, ఎస్ఐ!

**హైదరాబాద్,సెప్టెంబర్,17:**తెలంగాణలో ఇద్దరు పోలీసు అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి చిక్కారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటన జరిగింది. రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేసి, స్వీకరించిన కేసులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్/ఎస్‌హెచ్‌ఓ అర్కపల్లి ఆంజనేయులు, సబ్–ఇన్‌స్పెక్టర్ ద్యాప జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. ఒక కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో పాటు బాధితుడిని, అతని స్నేహితుడిని ఇకపై వేధించకుండా ఉండేందుకు ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తమ ప్రకటనలో వెల్లడించింది. పోలీసుల వేధింపులు ఎక్కువవడంతో బాధితుడు నేరుగా ఏసీబీని ఆశ్రయించాడు. ముందుగా రూ.10 లక్షలు డిమాండ్ చేసిన పోలీసులు, చివరికి రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితుడితో గత కొన్ని రోజులుగా నిందితులు బిర్యానీలు, కూల్ డ్రింకులు తెప్పించుకుని వేధించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో గణేష్ నిమజ్జన డ్యూటీలో ఉన్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, కీసర చెరువు సమీపంలో ఒక కారులో రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు సూచన మేరకే ఎస్ఐ ఈ డబ్బును స్వీకరించినట్లు ఏసీబీ అధికారులు



గుర్తించారు. ఏసీబీ అధికారులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, ఎస్ఐని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్ అనంతరం ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ ఇద్దరినీ అరెస్ట్ చేసిన ఏసీబీ, వారిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కీసర పోలీస్ స్టేషన్‌తో పాటు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు నిర్వహించింది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, టోల్–ఫ్రీ నంబర్ 1064కు సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ ప్రజలకు సూచించింది.

## తెలంగాణ అస్తిత్వ పోరాటానికి ప్రతీక : మంత్రి అడ్లూరి

కరీంనగర్ కలెక్టరేట్: తెలంగాణ రాష్ట్రం కేవలం భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని, అస్తిత్వ పోరాటానికి ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని కరీంనగర్‌లోని పోలీస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు కరీంనగర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద మంత్రి నివాళులర్పించారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పోరాట యోధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన రోజును



పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తోం దని తెలిపారు. పోరాటాలు కొనసాగాయని మంత్రి అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు అనేక ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోయాయని పేర్కొన్నారు.

## రష్యా నుంచి ఆయిల్ కొనొద్దు.. భారత్‌కు అమెరికా అల్టిమేటం..

### ఘాటుగా స్పందించిన న్యూఢిల్లీ

రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. రష్యాపై ఆధారపడటం తగ్గించుకోకపోతే, అసాధారణమైన ఆర్థిక ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. రష్యాపై కొత్త ఆంక్షల బిల్లును యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. అమెరికన్ కాంగ్రెస్‌లో రిపబ్లికన్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటల్ మాట్లాడుతూ.. "భారత్, చైనాలకు మా సందేశం ఒక్కటే. మీ పద్ధతి మార్చుకోండి. మీకు కావాల్సిన చమురు, గ్యాస్‌ను వేరే దేశాల నుంచి కొనండి. బుజ్జగింపులు సరైన వ్యూహం కాదు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కొత్త ఆంక్షల ద్వారా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చల వైపు నెట్టి, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "పుతిన్, మా దగ్గర నీ నంబర్ ఉంది. ఉక్రెయిన్.. మీరు ఒంటరి



కాదు" అని ఆయన అన్నారు. 'లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ చట్టం, రష్యా అధికారులు, బ్యాంకులు, అలాగే రష్యా ఇంధనాన్ని ప్రపంచవ్యాప్తంగా రవాణా చేస్తున్న 'షాడో ఫ్లీట్' (రహస్య ట్యాంకర్ల వ్యవస్థ)పై కఠిన ఆంక్షలు విధిస్తుంది.

# వినియోగదారులు తాము తినే ఆహార పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి...













**ఫుడ్ సేఫ్టీఆఫీసర్ డాక్టర్ రాజేందర్ రాజు కే. డీకే చాటింపు ;** వరంగల్ ప్రతినిధి ; 17 సెప్టెంబర్ 2026 ; కల్తీ నకిలీ ఆహార పదార్థాలపై మెరుపు దాడి.. హడలు పుట్టిస్తున్న తెలంగాణ సేఫ్ పోలీస్ ఎన్ఫోర్స్మెంట్. కుళ్లిపోయిన మాంసం, పురుగులు పట్టిన చికెన్, బూజు పట్టిన కూరగాయలు పాడైపోయిన స్వీట్లు, చెత్తబుట్టలో పడేయాల్సిన ఈ ఆహార పదార్థాలు డబ్బులు చెల్లిస్తూ మరీ తింటున్నారు ఆర్డర్స్ పెట్టి మరీ ఇంటికి తెప్పించి మీరు ప్రాణంగా ప్రేమించే మీ కుటుంబ సభ్యులకు తినిపిస్తున్నారు. ఎలుకలు బొద్దింకలు ఈగలు, దోమలు తినగా మిగిలిన దుర్వాసనతో కూడిన ఈ ఆహార పదార్థాలు మళ్ళీ వేడి చేసి ఘాటు మసాలా కల్తీ దినుసులు చల్లి మిమ్మల్ని ఊరిస్తూ మీ ఆకలి తీరుస్తూ మీ ఆరోగ్యాన్ని హరిస్తున్నాయి. ప్రాణాల మీదికి తెస్తున్నాయి. అని అంటున్నారు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర రాజు కాంచనపల్లి. మీరు ఏదైనా తినే ముందు ఏ హోటల్ కి వెళ్ళినా సరే ఒక్కసారి కిచెన్లోకి వెళ్లి చెక్ చేస్తే వాళ్లు నిల్వ ఉంచిన పదార్థాలు ఫ్రిజ్ లో జస్ట్ చూస్తే చాలు., తినటం సంగతి అలా ఉంచి వాటిని అలా చూసినందుకు ఎవరైనా సరే వెంటనే వాంతులు విరోచనాలతో హాస్పిటల్లో జాయిన్ అవుతారు. మీరు ఎంతో ఇష్టపడి జీఎస్టీ కూడా చెల్లించి అత్యంత ఖరీదైన వంటకాల్ని కొని మీ చేతులారా మీకు మీరే విషం తింటున్నారు.

మీరు తిన్నారు సరే మీ కుటుంబ సభ్యులకు ఎందుకు ఆ విషాన్ని స్లో పాయిజన్ లా ఇస్తున్నారో..? ఒక్కసారి ఆలోచించండి." అని హెచ్చరిస్తున్నారు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ రాజేందర్ రాజు. నాగోలు, కొత్తపేట,దిల్ సుఖ్ నగర్,వనస్థలిపురం లోని ప్రముఖ హోటల్ లో తెలంగాణ సేఫ్ ఎన్ ఫోర్స్ మెంట్ దాడుల్లో ఎన్నో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర రాజు మరియు సన్నీ లతో కూడిన టీజీ సేఫ్ పోలీస్ బృందాలు సంయుక్తంగా నిర్వహించిన మెరుపు దాడుల్లో 50 కేజీలకు పైగా కుళ్ళిపోయిన చికెన్ మటన్ రొయ్యలు గుడ్లు పట్టుబడ్డాయి. గడువు ముగిసిపోయిన ఇతర ఆహార పదార్థాలను ధ్వంసం చేశారు. అనుమానిత కొన్ని ఆహార పదార్థాలను వాటి నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించారు. ముఖ్యంగా నిబంధనలు అతిక్రమించి అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తున్న కొన్ని హోటల్స్ లలో తనిఖీలు నిర్వహించి షోకాజ్ నోటీసులు ఇవ్వటమే కాకుండా., కొన్ని హోటల్స్ ని సీజ్ చేశారు . వినియోగదారులు తాము తినే ఆహార పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్ రాజు తెలిపారు.



## చిగురు మామిడిలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

### మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం

చిగురుమామిడి (డీకే చాటింపు)సకల చరాచర సృష్టికి ప్రతి సృష్టి గావించి సర్వ మానవాళి మనగడకై అన్ని వృత్తుల వారికి సకల పనిముట్లు కల్పించి ప్రపంచాన్ని ముందుకు నడిపించే విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ పూజా కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి ఉప సర్పంచ్ మెడబోయిన రాజు లు హాజరై స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పంచభూతాలకు ప్రతిరూపమైన విశ్వకర్మ పథకాన్ని ఆవిష్కరించి మండలం అంతా సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుని ప్రార్థించి తీర్థప్రసాదాలు స్వీకరించరు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, వార్డు మెంబర్లు పెసరు రాధాకృష్ణ,వంతడుపుల దిలీప్,శ్రీమూర్తి శ్రీనివాస్, గిరబోయిన రవీందర్ , మాజీ ఫ్యాక్స్ చైర్మన్ జంగా రమణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు ,కోశాధికారి సిలుమోజు శ్రీకాంత్ గౌరవ సలహాదారు రాంపల్లి వెంకటచారి,రామోజు కృష్ణమాచారి సహాయ కార్యదర్శిలు రామోజు చంద్రమౌళి,విశ్వపతి వెంకటేష్, శ్రీరామోజు బ్రహ్మాచారి,కొత్తపెల్లి



శ్రీకాంత్,కొత్తపెల్లి వినోద్ కుమార్, చిట్టంపల్లి మురళి, గొల్లపెల్లి సదాచారి,గుగ్గిళ్ళ వేణుమాధవ్,అనువోజు చిరంజీవి,వడ్లూరి నరేష్, రంగు రాజేందర్,రమేష్,జగదీశ్వర్ శ్రీనివాస్,కేదారి,ఎదులపురం శ్రీనివాస్,పెద్దపెల్లి రవీందర్, కనపర్తి బ్రహ్మానంద చారి, చొప్పదండి సుధాకర్, అనూవోజు బాలకృష్ణ, ఆచారి కందారం మల్లేశం, కందుకూరి సత్యనారాయణ, చొప్పదండి సదాచారి, మూర్తి శ్రీనివాస్,శ్రీనివాస్,తిరుపతి ప్రశాంత్,సూర్య ప్రకాష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి:కలెక్టర్ భవేష్ మిశ్రా

ఆర్మూర్ విలేకరి సెప్టెంబర్ 17 (డీకే చాటింపు): భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆయన అన్ని మండలాల తహసిల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు ఎన్ని అని ఆరా తీస్తూ, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన జరుపుతూఈ నెలాఖరులోగా అన్నింటిని పరిష్కరించాలని కలెక్టర్ గడువు విధించారు. జూలై 31లోపు వచ్చిన అర్జీలలో ఏ ఒక్కటి కూడా పెండింగ్ లో ఉండకూడదని అన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టిని కేంద్రికరించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం, తిరస్కరణ విషయంలో పారదర్శకత, జవాబు దారీతనం పాటించాలని, అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అర్హత కలిగిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని, ఇసుక కేటాయింపులో అక్రమాలకు తావు లేకుండా,



మధ్య దళారుల ప్రమేయం లేకుండా గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులను క్షేత్రస్థాయిలో సంప్రదించి, వారికి నిర్ణీత ధరకే ఇసుక కేటాయింపులు జరుగుతున్నాయా, లేదా అని ఆరాతీయాలన్నారు.ఎక్కడైనా అవకతవకలు జరుగు తున్నట్లు గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని, అర్హులైన వారికి లాటరీ విధానం ద్వారా ఇళ్ళను కేటాయించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు , ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## చేతివృత్తుల అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత.. విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న - బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..

ఎల్బీనగర్,,సెప్టెంబర్ 17 (డీకే చాటింపు )మానవ మనుగడకు మార్గదర్శకుడు, సకల చరాచర సృష్టికి మరియు సమస్త వృత్తులకు మూలకారకుడైన విశ్వకర్మ భగవానుడి జయంతి సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ విశ్వకర్మ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు అనంతచారీ, ఉత్సవ కమిటీ చైర్మన్ ప్రవీణ్ ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో ఉన్న స్వర్ణకారుల మార్కెట్ వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గడ్డిఅన్నారం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, బీజేపీ నాయకులు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హాజరై విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వర్ణకారులు, చేతివృత్తుల కళాకారులు మరియు వారి కుటుంబ సభ్యులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో తరతరాలుగా చేతివృత్తులు, సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తున్న విశ్వకర్మ కుటుంబాల పాత్ర ఎంతో కీలకమన్నారు. వారి నైపుణ్యాన్ని గుర్తించి ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 'ప్రధానమంత్రి విశ్వకర్మ' పథకాన్ని తీసుకువచ్చిందన్నారు.ఈ పథకం ద్వారా సంప్రదాయ చేతివృత్తుల



వారికి నైపుణ్య శిక్షణ, ఆధునిక పనిముట్లకు సహాయం, రుణ సదుపాయం, మార్కెటింగ్ మరియు ఇతర సహాయక చర్యలు అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. స్వర్ణకారులు సహా అర్హత కలిగిన విశ్వకర్మ వృత్తిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ వృత్తిని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వం పట్టాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్.

క్యాతనపల్లి (డీకే చాటింపు): రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి ఠాగూర్ స్టేడియం జరిగిన సమావేశంలో వివిధ ప్రాంతాలలో నిర్మించుకున్న హిందూ దేవాలయాలు, మసీదులు, చర్చిలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు వెంటనే మంజూరు చేయాలని గురువారం పట్టణానికి చెందిన హిందూ ముస్లింలకు చెందిన కులస్తులు కోరారు. ఆ క్రమంలో చూస్తే..పట్టణానికి చెందిన ముస్లిం, హిందూ కులస్తులు వాళ్ల కమిటీకి చెందిన కుల పెద్దలు తమదైనశైలిలో మాట్లాడారు. ఆ నేపథ్యంలోనే పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కొత్తగా నిర్మించుకున్న హిందూ ముస్లిం క్రైస్తవ మతాలకు చెందిన ఆలయాలను సింగరేణి కానీ ప్రభుత్వం కానీ కూల్చి వేయకుండా పర్మిషన్ ఇవ్వాలని కోరారు. ఆ విషయమై మంత్రితోపాటు సింగరేణి ఏరియా జిఎంకు వినతి పత్రాలు సమర్పించిన రోజులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా వివిధ మతాలకు చెందిన కులస్తులు వాళ్లకు సంబంధించిన దేవాలయాలను నిర్మించుకోవడానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం పట్టణంలో ఉన్న అన్ని మతాలు కులస్తులకు చెందిన



హిందూ దేవాలయాలు, మసీదు, చర్చిలకు పట్టాలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ విషయమై రాష్ట్ర మంత్రి వివేక్ కూడా చొరవ తీసుకుని వాళ్ల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా సహాయం చేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో పట్టణంలోని హిందూ, ముస్లిం కులాలకు చెందిన స్థానిక పెద్దలు, కులస్తులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయంలో డ్రోన్ల ప్రాముఖ్యత....

బెల్లంపల్లి (డీకే చాటింపు) ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయం లో డ్రోన్ల ప్రముఖ్యత పై వ్యవసాయా శాఖ వారు రైతులకు అవగాహన నిర్వహించారు.గురజాల గ్రామ శివారు లో వ్యవసాయ శాఖ వారు క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారి చేయు విధానాన్ని చూపించారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ రైతులకు వివరిస్తూ డ్రోన్ వినియోగం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పశీటకు ఎరువులు గాని పురుగుమందులు కానీ కలుపు మందులు కానీ సూక్ష్మ పోషకాలు గాని పిచికారి చేసుకోవచ్చని, రైతులు పొలంలో దిగకుండా గట్టుపైనే ఉంటూ సులభంగా తక్కువ శ్రమతో పిచికారీలు చేసుకోగలరని తెలిపారు, గ్రోన్ల వినియోగం ద్వారా మందుల వినియోగం కూడా 20 నుంచి 30 శాతాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు, డ్రోన్ వాడడం ద్వారా రైతులు నేరుగా రసాయనాల తాకేప్రమాదాన్ని నివారించు కుని రసాయనిక చర్యకు లోనవ్వకుండా సురక్షితశీగా, పంటకు పురుగుమందులను కలుపు మందులను పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. పురుగు మందుల కూడా నేరుగా డ్రోన్ ద్వారా



పిచికారి చేయడం ద్వారా వాటి యొక్క పనితనం మెరుగుపడి త్వరగా తెగులు మరియు చీడ పీడలను అరికట్టి,దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గురుజాల ఏఈఓ గౌసియా, బెల్లంపల్లి ఏఈఓ సిహెచ్ తిరుపతి,మరియు రైతులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ క్రీడాకారిణికి సన్మానం...




బెల్లంపల్లి (డీకే చాటింపు )మండలం లోని జడ్పీహెచ్ఎస్ ఆకనపల్లి పాఠశాలలో తెలంగాణ పరిపాలన దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమానికి సర్పంచ్ శుద్ధ మల్ల వెంకటి, ఉప సర్పంచ్ డాక్టర్ రవి,స్థానిక వార్డు మెంబర్ ఓ రాజయ్య, మరియు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైన రీషేందర్ వర్మ 9వ తరగతి విద్యార్థిని అతని తండ్రి అయిన బోరిగం దేవేందర్ ని సన్మానించడం జరిగింది. జాతీయ స్థాయిలో కూడా రాణించి బెల్లంపల్లి పట్టణానికి మరియు ఆకనపల్లి గ్రామానికి పాఠశాలకు ఉపాధ్యాయులు అందరికీ పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం, సెప్టెంబర్,18, 2026

# ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్‌పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్‌పీసీ 60 శాతం, ఎల్‌ఎన్‌జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్‌గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మ్యాజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం.భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్‌పీజీ, 50% ఎల్‌ఎన్‌జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెళ్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హార్మ్యాజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్‌కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ.15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్‌పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్‌ఎన్‌జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది.భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్‌తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్‌కు వస్తున్నాయి.మోదీ అదికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్‌గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్‌లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది.వార్షికంగా మనకు 31 మి.టి ఎల్‌పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది.మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది. పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్‌లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారథ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

# నిజామాబాద్ కళా భారతి ఆడిటోరియం ఆకస్మిక తనిఖీ పనుల వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా




నిజామాబాద్ ప్రతినిధి (సెప్టెంబర్ 17 ): జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ స్థలంలో నిర్మిస్తున్నకళా భారతి ఆడిటోరియం ఆకస్మికంగా తనికి చేసి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. ఆడిటోరియం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేడుకల కోసం అధునాతన సదుపాయాలతో గ్రౌండ్ ఫ్లోర్ సహా ఐదు అంతస్తులతో నిర్మిస్తున్న భవన సముదాయం పనుల వివరాల గురించి ఆర్ అండ్ బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేదిక, రెండు బ్యాంకెట్ హాల్స్, సుమారు 1400 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం, ఆర్ట్ గ్యాలరీ పూర్తయ్యాయని ఆర్ అండ్ బి ఈఈ ప్రవీణ్ తెలిపారు. ఇప్పటికే ఫ్రేమ్ వర్క్ పూర్తయినందున మిగతా పనులను కూడా వేగవంతంగా జరిపించాలని కలెక్టర్ సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా కేంద్రంలో సరైన వేదికలు లేనందున కళాభారతి ఆడిటోరియం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. పనుల ప్రగతిని ఎప్పటి కప్పుడుతనకు నివేదించాలని సూచించారు. అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం పరిశీలించారు. గుండారం గ్రామంతో పాటు, నాగారం నందిగుట్ట ప్రాంతాల్లోని స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్ అండ్ బీ ఈ.ఈ ప్రవీణ్, రెవెన్యూ శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్

## నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశం- కొడిచెర్ల ఇసుక క్వారీ సందర్శన




నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (డీకే చాటింపు):బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి పోతంగల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ పనులను కలెక్టర్ బుధవారం సందర్శించారు.అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రాఆదేశించారు.అకడమిక్, అడ్మిన్ బ్లాక్ లు, డార్మెటరీ, కిచెన్, డైనింగ్, ఇండోర్ గేమ్స్, క్రికెట్ గ్రౌండ్, ప్లే గ్రౌండ్, టీచర్స్ క్వార్టర్స్, సెక్యూరిటీ బ్లాక్, పార్కింగ్ తదితర నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల వివరాలు ఆరా తీశారు. మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగు తున్నాయా లేదా అని గమనించారు.

నిర్దేశిత సమయం లోపు పనులన్నీ పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థు లందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తోందని అన్నారు. వీటి ప్రాధాన్యతను గుర్తెరిగి, పనుల నాణ్యతలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పూర్తి స్థాయిలో నిబంధనలు పాటించాలని అన్నారు. ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో సుమారు 2500 మంది పైచిలుకు విద్యార్థులు, 300 మంది వరకు బోధన, బోధనేతర సిబ్బంది ఉంటారని, వీరి అవసరాలకు సరిపడా మంచినీరు, డ్రైనేజీ వంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని అన్నారు.

భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు, నాణ్యతా లోపాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ కొడిచెర్ల ఇసుక క్వారీనిసందర్శించారు. క్వారీలో అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం నిబంధనలను అనుసరిస్తూ ఈ క్వారీ ద్వారా ఇసుకను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా గట్టి నిఘా ఉంచాలని, సీ.సీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# అన్ని గణేష్ మండపాలను జియో ట్యాగింగ్ అనుసంధానం

## సి.సి కెమెరాల నిఘాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పోలీస్ కమీషనర్ వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్17( డీకే చాటింపు):నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు వరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్ వరిధిలో గణేష్ మండపాల పై పోలీసుల నిఘా వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ పి.సాయి చైతన్య తెలియజేశారు. గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమయిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలతో పాటువాటి పరిసరా ప్రాంతాల్లోను అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కార్యచరణ ప్రణాళికతో పోలీస్ కమీషనరేటు వరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ తెలియజేశారు.నిజామాబాద్ కమీషనరేటు వరిధి లో మొత్తం 5681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో నిజామాబాద్ డివిజన్ వరిధి లో2545 విగ్రహాలు. ఆర్మూర్ డివిజన్ వరిధిలో 1959 విగ్రహాలు, బోధన్ డివిజన్ పరిధిలో 1177 విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు భద్రత కల్పించడం కోసం వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా విగ్రహాల ఏర్పాటుకు అవసరమయిన పోలీస్ అనుమతుల కై గణేష్ నవరాత్రి నిర్వహాకులు సంబంధిత పోలీస్ స్టేషన్ వెళ్లకుండా ఆన్లైన్ విధానం ద్వారా ధరఖాస్తు చేసుకున్న గణేష్ నవరాత్రి నిర్వహాకుల కు విగ్రహా ఏర్పాటుకు స్థానిక పోలీసులు అనుమతులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

24 గంటలు బ్లూకోర్ట్స్ సిబ్బంది పర్యవేక్షణ :

ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు కల్పిస్తున్న భద్రతలో భాగంగా సేక్టార్ వారిగా విధులు నిర్వహించే బ్లూ కోర్ట్ మరియు పెట్రో కార్ సిబ్బంది ప్రతిరోజు మూడు షిఫ్టుల వారిగా మూడు పర్యాయాలు మండపాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధ్యాయం చేస్తూ భద్రత విషయంలో నిర్వాహకులకు సూచనలు చేస్తూ మండపాల వారిగా జారీ చేసినా పాయింట్ బుక్కు లో సెక్టార్ పోలీసు సిబ్బంది సంతకము చేయడం జరుగుతుంది.

నిమజ్జనానికి సి.సి కెమెరాల ఏర్పాట్లు

నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు వరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలలో సి.సి కెమోరాల ఏర్పాటు చేయడం జరిగింది. నిజామాబాద్ లో ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్‌లో దాదావు 100 సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కెమెరాలు ఐ.పి టెక్నాలజీ తో రూపోందించడం జరిగింది. ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగింది. ఈ సి.సి టివిలు 24 X 7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది వర్యవేక్షణలో ఉంటుందన్నారు.



# ఏకదంతుడికి 108రకాల నైవేద్య ప్రసాదాలు సమర్పించిన విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ వాసులు

ఎల్బీనగర్, సెప్టెంబర్ 17, డీకే చాటింపు:-పర్యావరణ పరిరక్షణ కు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సంవత్సరం మట్టి వినాయకుడిని ప్రతిష్టించి ఆ మహాగణపతి కి అత్యంత శ్రద్ధా భక్తులతో ఘనంగా పూజలు నిర్వహించడం విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ వాసుల ప్రత్యేకతగా నిలుస్తుంది ఈ సంవత్సరం కూడా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజలో 108 రకాల మహా ప్రసాదాలను భక్తులు కాలనీవాసులు ఆ లంబోదరుడికి నైవేద్యంగా సమర్పించారు. ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మంకాల శేఖర్ రెడ్డి, గోల్నం అమర్ నాథ్ యాదవ్, కోశాధికారి ధర్మారెడ్డి,



కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (డీకే చాటింపు):తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతనజాతీయ జెండా ఎగుర వేశారు.అనంతరం పోలీస్ లైన్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు స్వీట్ ప్యాకెట్స్ మరియు నోట్ బుక్స్‌లు,పెన్ లు పంపిణీ చేయడం చేశారు.అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాదు ఎ.సి.పి ప్రకాష్ , ఎ.ఆర్. ఎ.సి.పి కృష్ణ , ట్రాఫిక్ ఎ.సి.పి మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సి.ఐ లు , ఆర్.ఐ లు , ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది , ఐటి కోర్ , సెంట్రల్ కాంప్లె సెల్ , స్పెషల్ బ్రాంచ్ , సిసిఆర్.బి , సైబర్ క్రైమ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



మంచిర్యాల్ (డీకే చాటింపు):జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం (సెప్టెంబర్ 17)తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. జనసేన ఆదిలాబాద్, పెద్దపల్లి జిల్లా కో ఆర్డినేటర్ చుంచు రాజ్ కిరణ్ పార్టీ కార్యాలయం వద్ద పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజాం బంధీల తెలంగాణ విముక్తి పొందేందుకు 1948 సెప్టెంబర్ 17 వరకు వేచి చూడాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన ఉద్యమ ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైందని కొనియాడారు. ఈ పోరాటంలో తెలంగాణ, మరత్వాడా, కర్ణాటక ప్రాంత ప్రజల త్యాగాలు వెలకట్టలేనివి అన్నారు..కార్యక్రమం లో జనసైనికులు అవునూరి రమేష్, ఆవుల సాగర్, పిట్టల సంధ్య, కమ్మరి హర్షిత, పిట్టల సుధాకర్, అర్షనపల్లి చరణ్, మేకల పవన్, ఆవుల శ్రవణ్, చిప్పకుర్తి రంజిత్, హర్షిత్, నవీన్, మాడుగుల నవీన్, బొంగు సుధీర్, చిప్పకుర్తి సంపత్, రుద్రపు సాయి కిరణ్, చిప్పకుర్తి శివ, వర్ధన్, వంశీ, క్రాంతి, శివ, గుణవర్ధన్ బత్తిని, సంపత్, బొల్లి సృజన్, కార్తీక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పట్టాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్

క్యాతనపల్లి (డీకే చాటింపు): రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి ఠాగూర్ స్టేడియం జరిగిన సమావేశంలో వివిధ ప్రాంతాలలో నిర్మించుకున్న హిందూ దేవాలయాలు, మసీదులు, చర్చిలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు వెంటనే మంజూరు చేయాలని గురువారం పట్టణానికి చెందిన హిందూ ముస్లింలకు చెందిన కులస్తులు కోరారు. ఆ క్రమంలో చూస్తే..పట్టణానికి చెందిన ముస్లిం, హిందూ కులస్తులు వాళ్ల కమిటీకి చెందిన కుల పెద్దలు తమదైనశైలిలో మాట్లాడారు. ఆ నేపథ్యంలోనే పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కొత్తగా నిర్మించుకున్న హిందూ ముస్లిం క్రైస్తవ మతాలకు చెందిన ఆలయాలను సింగరేణి కానీ ప్రభుత్వం కానీ కూల్చి వేయకుండా పర్మిషన్ ఇవ్వాలని కోరారు. ఆ విషయమై మంత్రితోపాటు సింగరేణి ఏరియా జిఎంకు వినతి పత్రాలు సమర్పించిన రోజులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా వివిధ మతాలకు చెందిన కులస్తులు వాళ్లకు సంబంధించిన దేవాలయాలను నిర్మించుకోవడానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం పట్టణంలో ఉన్న అన్ని మతాలు కులస్తులకు చెందిన హిందూ దేవాలయాలు, మసీదు, చర్చిలకు పట్టాలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ విషయమై రాష్ట్ర మంత్రి వివేక్ కూడా చొరవ తీసుకుని వాళ్ల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా సహాయం చేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో పట్టణంలోని హిందూ, ముస్లిం కులాలకు చెందిన స్థానిక పెద్దలు, కులస్తులు, సభ్యులు పాల్గొన్నారు.



# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో ప్రజా పాలన, విమోచన దినోత్సవ సంబరాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

## తెలంగాణరాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 17 (డీకే చాటింపు)ప్రజా పాలన దినోత్సవ సందర్బంగా బాలాపూర్ చౌ రస్తా లో జాతీయ జెండా ఆవిష్కరించిన తెలంగాణరాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకోసం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనముల రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నో సంస్కరణలు, మరెన్నో పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రగతి పదంలో అత్యున్నత స్థాయిలో నిలబెట్టాలని అనునిత్యం శ్రమిస్తుంది కాంగ్రెస్ సర్కార్ అని సామిడితెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకులు ఎరవెల్లి అరుణ రాష్ట్ర నాయకులు మట్ట సత్య నారాయణ రాష్ట్ర యాత్ సెక్రటరీ చరణ్ సామిడి నాయకులు గట్టు విరయ్య శినియోజకవర్గం ఎ సీ సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్ డివిజన్ యూత్ అధ్యక్షులు వరి కుప్పల శివ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అక్కిరెడ్డి దీక్షిత్ రెడ్డి రాష్ట్ర




నాయకులు దీూా లు ధరవత్ స్వామినాయక్, నక్క బాల కృష్ణ, ఆలేటి నని, సార్ల రవి, టిట్ల కృష్ణ, జానయ్య ప్రసాద్, గుడేటి నర్సింహా, పన్నాల సురేష్ 'గణేష్, ప్రభు,

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

## నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్

ఎల్బీనగర్, సెప్టెంబర్ 17( డీకే చాటింపు ) నాగోల్ డివిజన్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగోల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పంగ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా జి ఎస్ ఐ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో +ూ× డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా చింతల అరుణ సురేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. తెలంగాణ విమోచన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజా సేవలో ప్రతి



ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం మరియు విమోచన ఉద్యమం గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ముఖ్య నాయకులు, యువ కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి పుట్ట తిరుపతిని అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ సెప్టెంబర్ 17 (డీకే చాటింపు)రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమితులైన 2వ డివిజన్ అధ్యక్షులు పుట్ట తిరుపతిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పుట్ట తిరుపతి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీకి మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన పుట్ట తిరుపతికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీబారాణి అనిల్ కుమార్, 66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, 65 డివిజన్ అధ్యక్షులు నేదునూరు సునీల్,



మాజీ పాక్స్ చైర్మన్ పోలం అనిల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జీవన్, దోమ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు...



బెల్లంపల్లి (డీకే చాటింపు )పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు పాత బస్టాండ్ లోని జెండాను పట్టణ అధ్యక్షురాలు దారా కళ్యాణి మరియు రైల్వే స్టేషన్ ఏరియాలోని జెండాను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రజలకు మాత్రం 13 నెలల రెండు రోజులు రజాకార్ల పాలనలో నరకయాతన అనుభవించి ఎంతోమంది ప్రాణాలు బలిదానం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్,సీనియర్ నాయకులు మద్దెర్ల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, సీనియర్ నాయకులు వడ్నాల స్వామి, పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్, బాగ్ మోహన్,పుల్లూరి రాము,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో 39వ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు



మహేశ్వరం, సెప్టెంబర్ 17 (డీకే చాటింపు)ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్ర శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో మహాగణపతి 39వ నవరాత్రి మహోత్సవాలు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడోవా వ రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ రోజు పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా శ్రీ చంద్రు నాయక్ డీజీఎం ( హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ) సరూర్ నగర్ సర్కిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్య, కోశాధికారి కృష్ణయ్య, ఉత్సవ కమిటీ కన్వీనర్ వెంపటి కృష్ణమోహన్, చిలుక ఉపేందర్ రెడ్డి, గౌరిశెట్టి. అరుణ్ కుమార్, వనమా సుదర్శన్, గ్రంధి రమేష్, తమన్నా శ్రీధర్, దండు రాజు, గందే శ్రీకాంత్, గౌరీ శంకర్, సత్యనారాయణ,డా. రాంకిషన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పి.శ్రీకాంత్, కృష్ణ మూర్తి, రామ స్వామిబి గార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు... పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ దావ స్వాతి రమేష్...









ప్రధాన కార్యవర్గ సభ్యులకు ఉత్సవ కమిటీ సభ్యులకు, మహిళా మణులకు సేవలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా అధ్యక్షులు అక్కెనపెల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి జన్నం సత్యనారాయణ, కోశాధికారి రామోజు లక్ష్మణ చారి, కృతజ్ఞతలు తెలియజేశారు.





బెల్లంపల్లి (డీకే చాటింపు)శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఈరోజు శ్రీ భగవాన్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అధ్యక్షులు అక్కెనపెల్లి సత్యనారాయణ చేతుల మీదుగా విశ్వకర్మ పతాక ఆవిష్కరణ జరిగింది. విశ్వకర్మ కులస్తులు అందరూ మోటార్ వెహికల్స్ పైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నుండి పురవీధుల గుండా తిలక్ స్టేడియం నుండి కాంటా చౌరస్తా వరకు జై విశ్వకర్మ నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. విశ్వకర్మ భగవానుని ప్రపంచవ్యాప్తంగా ఈరోజు పూజలు యజ్ఞాలతో పూజించుకుంటూ ఈ యొక్క జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం వారు రాష్ట్ర సంఘం అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ మరియు బిసి వెల్ఫేర్ కార్యాలయాలలో ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా హర్షదాయకమని మడుపు రవికుమార్, రంగు ఉపేందర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .తర్వాత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ భగవానుని యజ్ఞ కార్యక్రమాన్ని ఏడుగురు దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు చెన్నోజు గణేష్ ఆచార్యులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ అలాగే పలువురు కౌన్సిలర్లు ఈ యజ్ఞ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పుర ప్రముఖులకు స్వర్ణకార మనుమయ సంఘాల



# ఫ్రీ క్యాన్సర్ వ్యాక్సిన్

మాస్కో : క్యాన్సర్.. ప్రస్తుతం సమాజంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో ఇదీ ఒకటి. మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు, వాతావరణ పరిస్థితుల కారణంగా స్త్రీపురుష బేధం లేకుండా.. వయసుతో సంబంధం లేకుండా.. క్యాన్సర్ విస్తరిస్తోంది. ఇప్పటి వరకు చికిత్స తప్ప నివారణ లేని వ్యాధి. అయితే దీనికి రష్యా శుభవార్త చెప్పింది. క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ అభివృద్ధి చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందిస్తామని కూడా తెలిపింది. ఈ ఆవిష్కరణ ఆరోగ్య రంగంలో భారీ మలుపును తీసుకురావచ్చు. ఈ వ్యాక్సిన్ ఎమ్ఆఎం సాంకేతికతపై ఆధారపడి రూపొందించబడింది, ఇది శరీరంలో క్యాన్సర్ కణాలను గుర్తించి నశింపజేసే రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మెలనోమా, లంగ్ క్యాన్సర్, ప్యాన్క్రియాస్ వంటి ఆరు ముఖ్య రకాలపై ప్రధానంగా పనిచేస్తుంది. రష్యా గమాలేయా జాతీయ ఎపిడెమాలజీ ? మైక్రోబయాలజీ రీసెర్చ్ సెంటర్‌లో అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌కు 'ఫ్యూచర్?వీ' అనే పేరు ప్రతిపాదించారు. మొదటి, రెండవ దశ ట్రయల్స్‌లో 100 మంది పైగా రోగులపై పరీక్షలు విజయవంతమయ్యాయి. ట్యూమర్ పరిమాణం 30?50% తగ్గడం, రోగ నిరోధకత పెరగడం గమనించారు. మూడవ దశ 2026లో ప్రారంభం కానుంది, ఇందుకు డబ్ల్యూహెచ్‌వో, ఈఎంఏ ఆమోదాలు కోరుతున్నారు. 2026 చివరి నుంచి ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందజేయనున్నారు. రష్యా ప్రభుత్వం, గమాలేయా సెంటర్, అంతర్జాతీయ సంస్థల సహకారంతో 10




కోట్ల డోసులు ఉత్పత్తి చేయబడతాయి. దిగువ ఆదాయ వర్గాలు, అభివృద్ధి చెడుతున్న దేశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించింది. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి, కానీ పూర్తి డేటా ప్రచురణకు ఆందోళన వ్యక్తం చేశాయి. పేటెంట్ హక్కులు, ఉత్పత్తి సామర్థ్యం ప్రధాన సవాళ్లు. విజయం సాధిస్తే, క్యాన్సర్ మరణాలు 40% తగ్గవచ్చని నిపుణులు అంచనా. ఈ వ్యాక్సిన్ విస్తరణతో క్యాన్సర్ చికిత్స ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పర్సనలైజ్డ్ మెడిసిన్‌కు మార్గం సుగమం అవుతుంది. మరిన్ని ట్రయల్స్ జరిగిన తర్వాత పూర్తి అమలు సాధ్యమవుతుంది.

# అక్కరకు కాని సంక్షేమ పథకాలు

మెదక్, : రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపోయామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్‌గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల పార్టీనాయకులువిఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించకుండా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ వెనకబడిపోయినట్లుగా కాంగ్రెస్ నేతలు గుర్తించినట్లుగా గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే 70 నుంచి 80 శాతం వరకు సర్పంచ్‌లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందేకానీ, రెండు విడతల్లో 8,555 గ్రామాల్లో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ 4,579 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించింది.

# మంత్రి పదవి కోసం స్పీడ్ తగ్గించారా?



నెల్లూరు, : కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఏపీ పాలిటిక్స్‌లో పరిచయం అక్కరలేని పేరు. 2014, 2019లో రెండుసార్లు వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి..గత ఎన్నికలకు ముందు ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేసి సైకిల్ ఎక్కారు. నెల్లూరు రూరల్‌లో మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. అలాంటి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఫైర్ బ్రాండ్ లీడర్‌గా..ఓవైపు వైసీపీని టార్గెట్ చేస్తూనే..మరోవైపు నియోజకవర్గ అభివృద్ధిపై ఫోకస్ పెడుతూ వచ్చారు. వందల కోట్ల నిధులతో నెల్లూరు రూరల్‌లో ఓ రేంజ్‌లో డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టి సీఎం చంద్రబాబుతో ప్రశంసలు పొందారు. పనితీరులో రాష్ట్రవ్యాప్తంగా 32వ స్థానం, నెల్లూరులో ఫస్ట్ ప్లేస్ సొంతం చేసుకున్న ఎమ్మెల్యే కోటంరెడ్డికి..విస్తరణలో మంత్రి పదవి పక్కా అంటూ ప్రచారం జరుగుతోంది. అందుకు తగ్గట్లే ఆయన కూడా దూకుడు పెంచుతూ వచ్చారు. కానీ కొన్ని రోజులుగా ఆయన తన రూట్‌ను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే ఎమ్మెల్యే కోటంరెడ్డికి నెంబర్ వన్ ప్లేస్ దక్కడం..సీఎం చంద్రబాబు దగ్గర ప్రశంసలు పొందడం వెనుక ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరుడు గిరిధర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నది పబ్లిక్ టాక్. ఎమ్మెల్యే కోటంరెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేనప్పుడు ఆ లోటు కనిపించకుండా గిరిధర్ రెడ్డి ప్రజల్లో తిరుగుతూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారట. ఒక్క మాటలో చెప్పాలంటే కోటంరెడ్డి గిరిధర్ రెడ్డే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అని ప్రజలు చెప్పుకునేలా వందల కోట్లతో అభివృద్ధి పనులను దగ్గరుండి జరిపిస్తున్నారట. ఇలా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించడం వల్లే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మంచి పేరు, ప్రశంసలు దక్కుతున్నాయని తెలుగు తమ్ముళ్లే చర్చించుకుంటున్నారట.అయితే ఒక పక్క మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నప్పటికీ ఎమ్మెల్యే కోటంరెడ్డి నెక్స్ట్ టార్గెట్ తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని ఎమ్మెల్యేను చేసుకోవడమేనట. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి తాను పోటీ చేయనని తన తమ్ముడే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని పలు సందర్భాల్లో చెప్పారు కోటంరెడ్డి. సోదరుడిని ఎమ్మెల్యే చేసేందుకు అమాత్య ఆశలను కూడా అలా పక్కన పెట్టి..నియోజకవర్గంపైనే ఫుల్ ఫోకస్ పెట్టారట కోటంరెడ్డి.రెండేళ్లు పూర్తికాక ముందే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.613 కోట్లతో చంద్రన్న రహదారులు, చంద్రన్న పార్కులు, చంద్రన్న వెలుగులు, బ్రిడ్జిల అభివృద్ధి పనుల జాతర చేపట్టారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. ఎక్కడా అవినీతికి తావు లేకుండా..ప్రతి పైసా ఖర్చు వివరాలను ప్రజలకు తెలిపేలా ఒక బుక్ లెట్ తయారు చేసి పబ్లిక్ డొమెయిన్‌లో ఉంచారట. అభివృద్ధి పనులకు సంబంధించిన బుక్లెట్‌ను సీఎం చంద్రబాబుకు కూడా చూపించారట ఎమ్మెల్యే కోటంరెడ్డి. వీటిలో కొన్ని పూర్తి కాగా..ఇంకొన్ని చివరి దశలో..మరి కొన్ని టెండర్ల దశలో ఉన్నాయని అంటున్నారు. ఇటీవల 339 పనులను ఒకేసారి స్థానిక ప్రజలతో శంకుస్థాపన చేసి 60 రోజుల్లోనే పూర్తి చేసి రికార్డు సృష్టించారు కోటంరెడ్డి. మరోసారి రూ.27 కోట్లతో ఈ నెల 22న స్థానిక ప్రజల చేత 240 చోట్ల ఒకేసారి ప్రారంభోత్సవాలు చేసేందుకు సిద్ధమవుతున్నారట.పక్కా వ్యూహం ప్రకారమే నియోజకవర్గ డెవలప్‌మెంట్‌కు టాప్ ప్రయారిటీ ఇస్తున్నారట కోటంరెడ్డి. తనకు మంత్రి పదవి వస్తే సంతోషం. కానీ వచ్చే ఎన్నికల్లో తమ్ముడిని ఎమ్మెల్యే చేసి తీరాలని పట్టుదలతో ఉన్నారట. కోటంరెడ్డికి అమాత్య యోగం ఎప్పుడు దక్కుతుందో? సోదరుడిని ఎమ్మెల్యే చేసేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

# తెరపైకి కంటెస్టెడ్..

నిజామాబాద్: రాజకీయాల్లో గెలిచిన నేతలకే పదవి, పలుకుబడి, గౌరవం ఉంటాయి. పనులు చేయించేది, ప్రజల తరఫున సమావేశాల్లో ప్రశ్నించేది కూడా పదవిలో ఉన్నవారే. మెజారిటీ సీట్లు గెలిస్తే అధికారపక్షం అంటారు.. తక్కువ సీట్లు వస్తే ప్రతిపక్షంలో కూర్చుంటారు. ప్రజాస్వామ్యంలో ఇది కామన్. కానీ కరీంనగర్‌లో ఎన్నికల్లో ఓడిన నేతలు కూడా పెత్తనం చెలాయించే వ్యూహం రూపొందిస్తున్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులతో సమానంగా 'కంటెస్టెడ్ ఎమ్మెల్యే', 'కంటెస్టెడ్ కార్పొరేటర్' గా స్వయంగా ప్రకటించుకుంటున్నారు. ఈమేరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వాహనాలకు స్టిక్కర్లు పెట్టుకుంటున్నారు. విజిటింగ్ కార్డులు ఇస్తున్నారు. ఈ వింత పరిణామం స్థానిక పాలనలో గందరగోళాన్ని సృష్టిస్తుంది.కరీంనగర్ కార్పొరేషన్‌లో 66 డివిజన్లు ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ కార్పొరేటర్ స్థానాలు గెలిచి పీఠం దక్కించుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ జరిగింది. అధికార కాంగ్రెస్ పీఠం కోసం సర్వశక్తులు ఒడ్డినా ప్రజలు కమలం వైపే మొగ్గుచూపారు. ఫలితాల తర్వాత కూడా బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థులను కలుపుకుని పీఠం కోసం మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ప్రయత్నాలు చేశారు. కానీ బీఆర్ఎస్ హ్యాండ్ ఇవ్వడంతో కాంగ్రెస్ ఆశలు ఆవిరయ్యాయ. ఇక ఓడిపోయిన నాయకులు పార్టీలోని నామినేటెడ్ పదవుల కోసం పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో 'కంటెస్టెడ్' పేరుతో సొంతంగా లేని పదవులు సృష్టించుకుని అధికారం చెలాయించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఇది కొత్త ట్రెండ్‌గా మారింది.ఈమేరకు పెద్ద ఫ్లెక్సీలపై 'కంటెస్టెడ్' ఎమ్మెల్యే/కార్పొరేటర్' అని పేరుపెట్టి రోడ్లపై ఏర్పాటు. మానకొండూరు, కరీంనగర్ కార్పొరేషన్ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొందరు కార్లపై స్టికర్లు అంటించుకుని అధికారిక స్థాయిలో తిరుగుతున్నారు.

మరికొందరు కలెక్టర్లు, ఎమ్మెల్యేల కార్యాలయాల్లో విజిటింగ్ కార్డులతో హాజరవుతుఆన్నరు. స్థానిక సమస్యల సమావేశాల్లో ప్రధాన అతిథులుగా పాల్గొంటున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓడిపోయిన అభ్యర్థులు ఎక్కువగా ఈ వ్యవహారం నడిపిస్తున్నారు.కంటెస్టెడ్ ట్రెండ్‌ను గెలిచిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికార దుర్వినియోగంగా పేర్కొంటున్నారు. పోలీసులకు ఫిర్యాదులు చేస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పార్టీ స్థాయిలో డిసిప్లినరీ చర్యలు, పబ్లిక్ హెచ్చరికలు జారీ అవుతున్నాయి. ప్రజల్లో గందరగోళం పెరిగి, నిజ అధికారులను గుర్తించడం కష్టమవుతోంది.

# కేసుల దర్యాప్తులో అలసత్వం వహించొద్దు

## ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నీలగిరి: పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను ఎస్పీ పరిశీలించి, స్టేషన్ పరిధిలో కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగావిచారణ చేసి, చట్టప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేకదృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచిం చారు. సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు

**పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు తరలింపు**

**అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో ఏటా 20వేలు జమ**

**సూరంపల్లిలో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన సిఎం చంద్రబాబు**



విజయవాడ: రాష్ట్రంలోని రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ. 6 వేలు ఇస్తున్నామన్నారు. రైతు ఖాతాలో ఏటా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. కేంద్రం రూ. 6 వేలు ఇస్తే.. మేం రూ.14 వేలు ఇస్తున్నామని చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని సూరంపల్లిలో అన్నదాత సుఖీభవ, పీఎం సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని.. రైతుల ఖాతాల్లోకి ఈ పథకానికి సంబంధించిన నిధులు విడుదల చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రైతులు సైతం టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నా రన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు సమయానికి సాగునీరు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపామని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ అసోంలో ఉండి దేశంలోని రైతులందరి ఖాతాల్లో నగదు వేశారని.. ఇది టెక్నాలజీకి ఉండే మహిమ అని వివరించారు. అదే సమయంలో కేంద్రం ఇవ్వాల్సిన నగదు అక్కడ విడుదల చేస్తే.. మనం ఇక్కడ విడుదల చేశామని సీఎం చెప్పారు. అవన్నీ మీ ఖాతాల్లో ఇప్పుడు పరిశీలించుకునే పరిస్థితికి వచ్చిందంటే.. టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుందో మీరందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్ళీ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంతోపాటు రైతుల్ని పూర్తిగా ఆదుకుంటామని మాట ఇచ్చామని చెప్పారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఇంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పాటయ్యామని సీఎం చంద్రబాబు వివరించారు. గడిచిన ప్రభుత్వం ఏ విధంగా దగా చేసిందనే విషయాలు కూడా మనం ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ?ఈ రోజు మూడో విడతలో 46,85000 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు డిపాజిట్ చేస్తున్నామని తెలిపారు. అటు కేంద్రం కానీ.. ఇటు రాష్ట్రం కానీ కలిపి మొత్తం రూ. 20 వేల అందిస్తున్నామన్నారు. ఈ విషయం రైతులందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తాను రైతు బిడ్డనని.. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. రైతు కుటుంబాలు ఇబ్బందుల్లో ఉండ కూదనే తన ఆలోచన, తపన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయానికి ప్రత్యేక బ్జడెట్ పెట్టించామని చెప్పారు. కృష్ణాజిల్లాలో నీళ్లు ఆలస్యంగా రావడం వల్ల తుఫాన్‌తో రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఇవ్వడం ద్వారా పంటలను కాపాడామన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉందన్నారు. ఏపీ ఇమేజ్ దెబ్బ తిందని.. పెట్టుబడులు పెట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా నిలిచిపోయేలా చేశారన్నారు. ఇరవై నెలల్లో ఒక్కో సమస్యను పరిష్కారం చేసుకుంటూ వస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇన్ని సమస్యలు ఉన్నా.. మీకు న్యాయం చేసిన ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని ధైర్యంగా చెబుతున్నానన్నారు.

# అడగడుగునా అడ్డంకులు... ముందుకు సాగేదెలా?

హైదరాబాద్: హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చాలనే రేవంత్ రెడ్డి సర్కార్ సంకల్పంలో 'మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్' కీలకమైనది. అయితే, ప్రారంభం నుంచీ ఈ ప్రాజెక్టు విమర్శలు, రాజకీయ వివాదాలు, నిర్వాసితుల ఆందోళనల మధ్య నలిగిపోతోంది. ఈ నేపథ్యంలో, అపోహలను తొలగించి, ప్రాజెక్టు పారదర్శకతను చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. 500 మంది నిపుణులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఈ ప్రాజెక్టు భవితవ్యాన్ని నిర్ణయించబోయే ఒక కీలక మలుపు.సాధారణంగా ఇలాంటి ప్రాజెక్టుల వివరణను అధికారులు లేదా కన్సల్టెంట్లు ఇస్తారు. కానీ మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎం స్వయంగా వివరణ ఇవ్వాలని నిర్ణయించుకోవడం వెనుక బలమైన రాజకీయ, పరిపాలనాపరమైన వ్యూహం ఉంది. బఫర్ జోన్ పరిధిలోని ఇళ్ల కూల్చివేతలు, నిర్వాసితులకు పరిహారం వంటి అంశాలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. బాధితుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు నేరుగా ముఖ్యమంత్రే హామీ ఇస్తున్నారు అనే నమ్మకాన్ని కలిగించడం దీని ప్రధాన ఉద్దేశం. మూసీని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో మారుస్తామన్న తన విజన్‌ను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లడం ద్వారా, అభివృద్ధి నిరోధకులు ఎవరో ప్రజలే తేల్చుకోవాలనే సంకేతాన్ని ఆయన ఇవ్వనున్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ప్రాజెక్టు పట్ల ప్రభుత్వానికి ఉన్న స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వారికి వివరించడం ద్వారా నిధుల సమీక రణను సులభతరం చేసుకోవడం మరో లక్ష్యంముఖ్యమంత్రి తన ప్రజెంటేషన్‌లో ఐదు దశల్లో జరగబోయే అభివృద్ధిని వివరించను న్నారు. మొదటి దశలో చేపట్టబోయే పనులు, అందుకు అవసరమైన భూసేకరణ, రక్షణ గోడల నిర్మాణం గురించి క్లారిటీ ఇవ్వనున్నారు. 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలకు చట్టబద్ధంగా విలువ లేకపోయినా, మానవీయ కోణంలో ఇందిరమ్మ ఇళ్లు, ప్రత్యా మ్నాయ స్థలాలు, ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం హామీ ఇవ్వనున్నారు.బాపూఘాట్ వద్ద రూ.400 కోట్లతో నిర్మించ తలపెట్టిన 'గాంధీ సరోవర్', నది ఇరువైపులా నిర్మించబోయే ఎకనామిక్ జోన్ల గురించి విడమర్చి చెప్పనున్నారు.ప్రాజెక్టుకుమోక్షం కలగడం అనేది ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. మేధా పాట్కర్ వంటి సామాజిక కార్యకర్తలు ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరుతున్నారు. ప్రజెంటేషన్ తర్వాత నిర్వాసితుల అనుమానాలు పటాపంచలైతేనే క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అవుతాయి. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించారు. ఒకవేళ ప్రతిపక్షాలు సానుకూలంగా స్పందిస్తే ప్రాజెక్టుకు రాజకీయ అడ్డంకులు తొలగుతాయి. లేనిపక్షంలో ఇది కేవలం అధికార పక్ష 'షో'గా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# నిలువ నీడేది.. బస్టాండ్ జాడేది?



కాటారం : కాటారం మండల కేంద్రం నాలుగు మండలాల కూడలి నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఇక్కడ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. కానీ నిలువ నీడేది ? బస్టాండ్ జాడేది ? దీనికి ఆర్టీసీ అధికారులు ఏం సమాధానం చెబుతారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో గతంలో నిర్మించిన బస్టాండ్లు భూ వివాదాల 'సుడి'లో కనుమరుగయ్యాయి. ఏదేమైనా ఇప్పుడు కష్టాలు పడుతున్నది ప్రయాణికులు. కాటారం మండల కేంద్రం నుంచి కరీంనగర్, కాళేశ్వరం, వరంగల్, గోదావరిఖని ప్రాంతాలకు నిత్యం పదుల సంఖ్యలో బస్సులు, వందల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం వందలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. అయితే నిలువ నీడలేక ఎండ, వానలకు దుకాణాల ముందు తలదాచుకోవడం తప్పడం లేదు. రద్దీ పెరిగితే రోడ్లపైనే పడిగాపులు తప్పవు.ఎండాకాలంలో ఎన్ని తిప్పలో..: రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగు తోంది.కాటారం మండల కేంద్రంలోనిలువ నీడ లేక మండే ఎండలోనే ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షించాల్సిన వస్తోంది. తలదాచుకు నేందుకు నీడ లేక, తాగడానికి నీరు లేక ప్రయాణికులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. మరోవైపు కాలకృత్యాలకు దిక్కులు చూడాల్సిన దుస్థితి నెలకొన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగింది. దీనికి తోడు మండలాల్లో ప్రయాణికులకు ఎలాంటి సదుపాయాలు లేక మండుటెండలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రవాణా చార్జీలు పెంచి వసూలు చేస్తున్న ఆర్టీసీ సౌకర్యాల కల్పన పై నిర్లక్ష్యం చేస్తుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

అధికారులకు పట్టింపేదీ..: కాటారం మండల కేంద్రంలో మూడు దశాబ్దాల క్రితమే ఒకటి చాలదన్నట్లు రెండు బస్టాండ్లు నిర్మించారు. మంథని రహదారి మార్గంలో ఒకటి.. మహాదేవపూర్ వెళ్లే మార్గంలో( ప్రభుత్వాసుపత్రి సమీపంలో) మరొకటి నిర్మించినా ఏళ్ల తరబడిగా వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో శిథిలావస్థకు కూడా చేరాయి. ఈ నేపథ్యంలో బస్టాండ్ ల కోసం భూములు ఇచ్చిన వారే తిరిగి వెనక్కి తీసుకునే ప్రయత్నం చేయడంతో వివాదాలు న్యాయస్థానాల దాకా వెళ్లాయి. కాటారంలో ధరలు పెరిగిన క్రమంలోనే ఇలా జరిగిందన్నది ప్రచారంలో ఉంది.

కాటారం మండల కేంద్రంలో ఇదీ పరిస్థితి..: కాటారం మండల కేంద్రం నుంచి మారుమూల ప్రాంతాల్లో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాలు లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రజలు నిత్యం వందల సంఖ్యలో వివిధ పనులు, ఆసుపత్రులు, నిత్యావసర సరుకులు, సామగ్రి కొనుగోలు కోసం కాటారం మండల కేంద్రానికి వస్తుంటారు.

# సీఎన్జీ గ్యాస్ కోసం మూడు కిలోమీటర్ల వరకు బారులు తీరిన ఆటోలు..!



హైదరాబాద్ : పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలో ఈ దుస్థితి మరింతగా నెలకొన్నది. సీఎన్జీ గ్యాస్ కోసం బుధవారం అంబర్‌పేటలో మూడు కిలోమీటర్ల మేర క్యూలైన్‌లో వేచి ఉండటం పరిస్థితికి అద్దం పడుతున్నది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక బంకులు మూతపడ్డాయి. ఎక్కడ చూసినా బంకుల ముందు నోస్టాక్ బోర్డులే దర్శనమిచ్చాయి. కాగా, హైదరాబాద్ నగరంలో వాహన ఎల్‌పీజీ గ్యాస్ ధరలు ఇష్టానుసారంగా పెంచుతున్నారని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఎల్‌పీజీ ధర రూ.63 ఉండగా, ఇప్పుడు రూ.90 దాటిందని వాపోతున్నారు. ఆయిల్ కంపెనీలు ఇంధన సరఫరా చేయడం లేదని ఎల్‌పీజీ, సీఎన్జీ బంక్‌ల వద్ద నిర్వాహకులు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారని వాపోయారు. సికింద్రాబాద్, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్, సనత్‌నగర్, ఎల్‌బీనగర్, మెహిదీపట్నం తదితర ప్రాంతాల్లోని బంక్‌ల వద్ద ఆటోలు ఎల్‌పీజీ, సీఎన్జీ కోసం భారీగా క్యూ కట్టాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 460కి పైగా పెట్రోల్ బంకులు ఉండగా, అందులో 95 స్టేషన్లలో గ్యాస్ పంపులు అందుబాటులో ఉన్నాయి. మరో 35 కేంద్రాల్లో నేచురల్ గ్యాస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి.

# భవిష్యత్తును నిర్ణయించే 13 జిల్లాలు..




కోల్ కత్తా, : రత దేశం యొక్క రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్తును దేశంలోని కేవలం 13 జిల్లాల జనాభా స్వరూప స్వభావాలు నిర్ణయించబోతున్నాయి. ఈ 13 జిల్లాల జనాభా 2.80 లక్షల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని, అది భారత్‌లో ఉంటుందా.. వెళ్లిపోతుందా వేరే దేశం అవుతుందా అన్నది నిర్ధారిస్తుంది. ఈ 2.80 లక్షల చదరపు కిలోమీటర్లు 7 రాష్ట్రాలతో కలిసి ఉన్నాయి. ఈ 13 జిల్లాలు అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్ 100 కి.మీ పొడవు. 22 కి.మీ వెడలప్పు ఉన్న ఈ కారిడార్‌కు సమీపంలో అస్సోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, త్రిపుర రాష్ట్రాలకు చెందిన 13 జిల్లాలు రాబోయే పది ఇరవై ఏళ్లలో భారత దేశంపు భాగ్యాన్ని నిర్ధారించడంతోపాటు ఇండియా మ్యాప్ ఎలా ఉంటుందో డిసైడ్ చేస్తుంది. సిలిగురి 100 కి.మీ. పొడవు, 22 కి.మీ. వెడల్పు కలిగిన చిమటాగా ఈశాన్య భారతంలోని 7 రాష్ట్రాలను దేశ మిగిలిన భాగంతో కలుపుతుంది. ఈ కారిడార్ సమీపంలో బిహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లోని 13 జిల్లాలు ఉన్నాయి, ఇవి 2.8 లక్ష చ.కి.మీ. విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్తును, దేశ మ్యాప్ స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తాయి. బిహార్‌లోని

## సిలిగురి కారిడార్ కీలకం..

అరరియా, పూర్ణియా, కటిహార్, కిషన్‌గంజ్ జిల్లాలు 38?68% ముస్లిం జనాభా కలిగి ఉన్నాయి. బంగ్లాదేశ్‌కు సమీపంలో ఉన్నాయి. మొత్తం జనాభాలో బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారే ఎక్కువ. ఇక పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ కూడా ముస్లిం జనాభా కలిగిన దేశాలే. ఉత్తర బెంగాల్‌కు కీలకం, హిందూ?ముస్లిం సమతుల్యం జార్ఖండ్‌కు చెందిన పాకూరు, గోడ్డా, సాహిబ్‌గంజ్, దుమ్కా, జమతారా, దేవఘర్ గిరిజన జిల్లాలు 44 శాతం ఉన్న వీరి జనాభా ఇప్పుడు 22 శాతానికి పడిపోయింది. ఇక ముస్లిం జనాభా 7 శాతం నుంచి 24 శాతానికిపెరిగింది. ఈ జిల్లాల్లో ముస్లిం జనాభా పెరుగుదల బంగ్లాదేశ్ చొరబాటు, సంఘటనా ప్రభావాలతో ముడిపడి ఉంది. 1946 ముస్లిం లీగ్ తీర్మానం ఈ జిల్లాలను బెంగాల్‌లో కలపాలని డిమాండ్ చేసింది. శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రయత్నాలతో హిందూ బలమైన ప్రాంతాలు బెంగాల్‌లో ఉంచబడ్డాయి. 1956 వరకు ఈ ప్రాంతాల్లో విభజన ఉద్రిక్తతలు కొనసాగాయి. పాకిస్తాన్ 1940 నుంచి ఈ జిల్లాలపై కన్ను పెట్టింది. 13 జిల్లాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భద్రతను, రాజకీయ శక్తిని ప్రభావితం చేస్తాయి. బీజేపీ బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిపక్ష ఆధిపత్యం పెరిగే అవకాశం. ఇటీవల బిహార్ నేత ప్రకటనలు సిలిగుడి 'నెక్'ను లక్ష్యంగా చేసుకున్నాయి. 2050 నాటికి భారత్ 170 కోట్ల జనాభాకు చేరుకుంటుంది, ఈ ప్రాంతాలు దానిలో కీలక పాత్ర పోషిస్తాయి. జనాభా అసమతుల్యత భారత్‌లో ఉత్తరదక్షిణ విభేదాలను పెంచుతోంది. ఈశాన్య భద్రతా ప్రణాళికలు, జనాభా నిర్వహణ విధానాలు తప్పనిసరి. రాబోయే జనాభా లెక్కలు ఈ ట్రెండ్‌ను స్పష్టం చేస్తాయి, దేశ ఐక్యత కాపాడటానికి చర్యలు తీసుకోవాలి.

# భారం... భారం..



న్యూఢిల్లీ, : ఇరాన్ – అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం, గల్ఫ్ దేశాల్లోయిని ఆయిల్ రిఫైనరీలు, ఎల్‌పీజీ కంపెనీలపై ఇరాన్ చేస్తున్న దాడులతో క్రూడ్ ఆయిల్ సరఫరా, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 105 డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలో అన్ని దేశాలు ఆయిల్ ధరలు పెంచుతున్నాయి. మన దేశంలో గ్యాస్ ధర పెరిగింది. మరోవైపు వంటనూనెతోపాటు చాలా రకాల వస్తువులపై యుద్ధం ప్రభావం పడింది. దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇది ప్రజల జీవన ఖర్చులను మరింత భారపడేస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. రెండు వారాల్లోనే అనేక కీలక ఉత్పత్తులు, సేవల ధరలు గణనీయంగా పెరిగాయి. ఇది ఆర్థిక విధానాలు, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావాల వల్లేనా, లేక ఇతర కారణాలా అనే చర్చకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ తెలిపిన వివరాల ప్రకారం వాణిజ్య సిలిండర్ ధర రూ.100 కుపైగా పెరిగింది. గృహ సిలిండర్ ధర రూ.60 పెరిగింది. వంట నూనెల ధర రూ.10 నుంచి రూ.30 వరకు పెరిగింది. పారిశ్రామిక డీజిల్ లీటర్‌కు రూ.20కిపైగా పెరిగింది. అధిక గ్రేడ్ పెట్రోల్ లీటర్‌కు రూ.2కుపైగా పెరిగింది. ఫుడ్ డెలివరీ సర్వీస్‌లు ఆర్డర్‌కు రూ.2 పెంచాయి. విమాన చార్జీలు రూ.400 నుంచి రూ.2,000 వరకు పెరిగాయి. ప్లాస్టిక్ ప్యాకేజింగ్ సెట్‌కు రూ.30?50 వరకు పెరిగింది. కుకింగ్ అప్లయన్స్‌లు (ఇండక్షన్) ధరలు 35?45% పెరిగాయి. ఇవి రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి,

**ఎందుకు పెరిగాయంటే.. :** అంతర్జాతీయ ఆయిల్ ధరలు, డాలర్ విలువ పెరగడం, రూపాయి విలువ పతనం. ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు. ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీలు, సబ్సిడీలు తగ్గించడం వల్ల కూడా ప్రజలపై భారం పడుతోందని కాంగ్రెస్ ఆరోపణ. మరోవైపు, గ్లోబల్ సప్లై చైన్ సమస్యలు, ఇన్‌ఫ్లేషన్ ఒత్తిడి కూడా పాత్ర వహిస్తున్నాయి. రెండేళ్లలో ఇలాంటి ట్రెండ్ కొనసాగుతోంది. ధరల పెరుగుదలపై ప్రభుత్వం ఇంకా అధికారికంగా స్పందించలేదు, కానీ మునుపటి సందర్భాల్లో ట్యాక్స్ కట్స్, సబ్సిడీలు ప్రకటించింది. అయితే, ఇది తాత్కాలిక పరిష్కారాలేనని విమర్శకులు అంటున్నారు. ప్రజలు ఇప్పటికే కిచెన్ బడ్జెట్‌లు దెబ్బతింటున్నాయి. ధరలు నియంత్రించడానికి ప్రభుత్వం లాంగ్?టర్మ్ విధానాలు అవసరం. లేదంటే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దీని ప్రభావం పడే అవకావం ఉంటుంది.

# 21 మీటర్లు దాటితే హై-రైజ్ భవనాలు

హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం బిల్డింగ్ రూల్స్‌లో కీలక సవరణలు చేసింది. ఇకపై 21 మీటర్ల పైబడిన వాటినే హై-రైజ్ భవనాలుగా గుర్తిస్తారు. భారీ నిర్మాణాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూనే, రోడ్డు వెడల్పును బట్టి అదనపు అంతస్తుల నిర్మాణానికి వెసులుబాటు కల్పించింది. సెట్‌బ్యాక్ నిబంధనలలో 10 శాతం సడలింపునిచ్చింది. పట్టణాల్లో వర్టికల్ గ్రోత్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించింది. తెలంగాణలో శరవేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, భవన నిర్మాణ రంగాన్ని మరింత క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రియల్ ఎస్టేట్ రంగానికి నూతన జవజీవాలు పోస్తూ.. నిర్మాణ నిబంధనలలో కీలక మార్పులు చేస్తూ మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ జీవో 95ను విడుదల చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పేరుతో వెలువడిన ఈ ఉత్తర్వులు.. ముఖ్యంగా హై-రైజ్ భవనాలు, టీడీఆర్ వినియోగం, అదనపు అంతస్తుల అనుమతులపై స్పష్టమైన మార్గదర్శకాలను వెలువరించాయి. ప్రభుత్వం తాజా సవరణల ప్రకారం.. భవనాల ఎత్తు విషయంలో స్పష్టతనిచ్చింది. ఇకపై 21 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నిర్మాణాలను మాత్రమే 'హై-రైజ్' భవనాలుగా పరిగణిస్తారు. అయితే, సాంకేతిక అవసరాల కోసం నిర్మించే చిమ్నీలు, కూలింగ్ టవర్లు, లిఫ్ట్ మెషిన్ రూములు, వాటర్ ట్యాంకులను ఈ ఎత్తు లెక్కలోకి తీసుకోరు. ఇది నిర్మాణదారులకు సాంకేతిక పరంగా కొంత ఉపశమనం కలిగించనుంది. బదిలీ చేయగల అభివృద్ధి హక్కులవినియోగాన్ని ప్రభుత్వం మరింత తప్పనిసరి చేసింది. 750 నుండి 2000 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 18 నుండి 21 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణాలు చేపట్టాలంటే టీడీఆర్ వాడటం నిబంధనగా మార్చారు. 10 అంతస్తులకు మించిన భవనాల్లో 10వ అంతస్తు పైబడిన విస్తీర్ణంపై 3 శాతం, అలాగే 20 అంతస్తులు దాటిన భవనాల్లో 20వ అంతస్తు పైబడిన ఏరియాపై 5 శాతం టీడీఆర్ లోడింగ్ ఉండాలి. నిర్మాణ అనుమతి సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలి, మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వచ్చే లోపు అందజేయాల్సి ఉంటుంది. నగరాల్లో స్థల లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో 'వర్టికల్ గ్రోత్'ను ప్రోత్సహించేందుకు రోడ్డు వెడల్పు ఆధారంగా అదనపు అంతస్తులకు అనుమతినిచ్చారు. 2000 చ.మీ కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 40 అడుగుల రోడ్డు ఉంటే 3 అదనపు అంతస్తులు, 60 అడుగుల రోడ్డు ఉంటే 4 అదనపు అంతస్తులు, 80 అడుగుల రోడ్డు ఉంటే 5 అదనపు అంతస్తుల వరకు నిర్మించుకోవచ్చు. భవనాల చుట్టూ వదిలే సెట్‌బ్యాక్ నిబంధనలలో టీడీఆర్ వినియోగం ద్వారా 10 శాతం వరకు సడలింపు పొందే అవకాశం కల్పించారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా భవనం చుట్టూ కనీసం 7 మీటర్ల సెట్‌బ్యాక్ ఉండాలనే నిబంధనను మాత్రం కచ్చితంగా పాటించాలి. మాస్టర్ ప్లాన్ రోడ్ల మార్పులు జరిగినప్పుడు కన్వర్షన్ ఛార్జీలు చెల్లించి, దానికి సమానమైన టీడీఆర్‌ను సమర్పించే వెసులుబాటు కూడా కల్పించారు.

# ఇక పారిశ్రామిక ప్రగతి పరుగులే

హైదరాబాద్, : రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పారిశ్రామిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2026–27 బడ్జెట్‌లో పరిశ్రమలు , ఐటీ శాఖలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఐటీ రంగానికి నిధులను పెంచుతూ రూ. 875 కోట్లు కేటాయించగా, పరిశ్రమల శాఖకు రూ. 3,490 కోట్లు ప్రతిపాదించింది. కేవలం హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికే పరిమితం కాకుండా, నగరం చుట్టూ ఐటీని విస్తరించేలా 'గ్రిడ్'విధానానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. గ్లోబల్ హబ్ గా హైదరాబాద్: దేశంలోని మొత్తం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో20% హైదరాబాద్‌లోనే ఉండటం విశేషం. గతేడాది కొత్తగా 70 జీసీసీలు ఇక్కడ కొలువుదీరాయి. గూగుల్ వంటి టెక్ దిగ్గజం తన 'సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్'ను ఇక్కడ నెలకొల్పడం గమనార్హం.

టీ–ఫైబర్ లక్ష్యం: ఇప్పటికే 8,888 గ్రామ పంచాయతీలు, 4,800 ప్రభుత్వ సంస్థలకు హై–స్పీడ్ ఇంటర్నెట్ అందించిన ప్రభుత్వం, ఈ ఏడాది చివరి నాటికి ఆ సంఖ్యను 50 వేలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎగుమతుల జోరు: రాష్ట్ర ఐటీ ఎగుమతులు రూ. 3.13 లక్షలకోట్లకుచేరాయి. వీటి ద్వారా 9.39 లక్షలమందికి పైగాఉపాధి లభిస్తోంది. డేటాసెంటర్ ఆధునీకరణకు రూ.100కోట్లు కేటాయించారు.

పారిశ్రామిక ప్రగతి.. కొత్త హబ్‌లు: కొడంగల్ ఇండస్ట్రియల్ పార్క్: పశ్చిమ తెలంగాణలోని కొడంగల్‌ను ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు 'మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్'ను అభివృద్ధి చేయనున్నారు. రేడియల్ రోడ్–2 సమీపంలో దీనికోసం భూములను సమీకరిస్తున్నారు.

జహీరాబాద్ స్మార్ట్ సిటీ: కేంద్ర సహకారంతో 3,245 ఎకరాల్లో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్నారు. జిల్లా కారిడార్లు: హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో కొత్త పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి రూ. 146.50 కోట్లు, గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు రూ. 241.96 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న 'యూనిటీ మాల్' కోసం రూ. 173.16 కోట్లు ప్రతిపాదించారు.

ఎగుమతుల్లో రికార్డు వృద్ధి: తెలంగాణ పారిశ్రామిక ఎగుమతులు గతేడాది కంటే 39.30% అద్భుత వృద్ధి సాధించి రూ. 1,61,843 కోట్లకు చేరాయి. దేశవ్యాప్త ఎగుమతుల్లో 4.37% వాటాతో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. మన రాష్ట్రం నుంచి ప్రధానంగా అమెరికా (23.64%), యూఏఈ (11.74%) దేశాలకు ఔషధాలు, ఏరోస్పేస్, ఎలక్ట్రికల్ పరికరాలు ఎగుమతి అవుతున్నాయి.

భవిష్యత్తు లక్ష్యాలు. 2047 విజన్: డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్: హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామి ఏరోస్పేస్ హబ్‌గా నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం 1,500 ఎంఎస్ఎంఈలను (టూఓఇ) ఒకే గొడుగు కిందికి తీసుకురానుంది.

లైఫ్ సైన్సెస్ పాలసీ: 2026–30 నూతన లైఫ్ సైన్సెస్ విధానాన్ని తీసుకురావడంతో పాటు, జీనోమ్ వ్యాలీని మరో 300 ఎకరాలకు విస్తరించనున్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత: 119 నియోజకవర్గాల్లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా 'ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్'లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు నాయబ్ తహశీల్దార్‌పై సస్పెన్షన్ వేటు

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు నాయబ్ తహశీల్దార్ శ్రీధర్ నాయక్‌పై సస్పెన్షన్ వేటుపడింది. కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా అక్రమంగా పౌతి (సక్సెషన్) నమోదు చేసినందుకు గానూ ఆయన్ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.

విధుల నిర్వహణలో అక్రమాలకు పాల్పడుతూ.. కుటుంబసభ్యుల అనుమతి లేకుండా ఫౌతీ నమోదు చేశారని శ్రీధర్ నాయక్‌పై ఇటీవల ఆరోపణలు వచ్చాయి. వాటిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు.. ఆరోపణలు నిజమేనని నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే శ్రీధర్ నాయక్‌పై చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 'ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలి'

## - తెలుగు నాటక సమాజాల సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



పెన్‌పహాడ్: ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలని



నాటక సమాజాల సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిలకత్తుల పుల్లయ్య, గుండు వెంకటేశ్వర్లు కోరారు. పెన్‌పహాడ్ మండలం పొట్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ సీతారామాంజనేయ స్వామి కళాకారులచే తడకమళ్ల రామచంద్రరావు రచించిన "దమయంతి స్వయంవరం" నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు పద్య నాటకాలు అంతరించిపోకుండా నేటి కాలపు యువతీ యువకులను ప్రోత్సహించి, కళలకు జీవం పోసే విధంగా పాలకులు తోడ్పడాలని కోరారు. అంతరించిపోతున్న కళలను మళ్లీ ముందుకు తీసుకు రావాలనే సంకల్పంతో ఆనాటి సీనియర్ కళాకారులు నేటి యువతీ యువకులను, బాల బాలికలను ప్రోత్సహిస్తూ చాలా రోజులు కష్టించి ఇలాంటి పద్య నాటకాలు నేర్పించి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. దీనికి తోడుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కళాకారులను ప్రోత్సహిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటక సమాజాల సమైక్య జిల్లా మాజీ అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్. దమయంతి స్వయంవరం నాటక సంగీత దర్శకుడు బాసంపల్లి యాదగిరి, జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, నాటక పాత్రధారులు, ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న, సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ రెడ్డి, బెల్లంకొండ యాదగిరి, బాసంపల్లి జగదీష్, ఏలే నారాయణ, ధనియాకుల సత్యనారాయణ, రాగి భాస్కరాచారి, దాచేపల్లి లక్ష్మి, కందిమళ్ల నాగలక్ష్మి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, నారాయణ, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పద్మావతి, రఘునాథమ్మ, గోధుమల ఈశ్వరమ్మ, చల్లా సంచాక్షరి, చెరుకు కృష్ణయ్య, చల్లా ప్రసీద, నెమ్మని సాంబయ్య, గురులింగాచారి, నరసింహాచారి పాల్గొన్నారు.



## గచ్చిబౌలి, రాయదుర్గంలలో భారీగా పెరిగిన


# ఇళ్ల రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. గత ఫిబ్రవరి నెలలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు 32 శాతం మేర పెరిగాయి. అధిక విలువ కలిగిన ఇళ్లకు అధికంగా డిమాండ్ ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. గౌచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి ప్రాంతాల్లో అధిక విలువ ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు పేర్కొంది. అత్యధికంగా ఒక్క ఫ్లాట్ రూ.8.90 కోట్లు పలికినట్లు తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో సొంతిల్లు కొనుగోలు చేయాలనుకుంటున్న వారి సంఖ్యా పెరుగుతోంది. దీంతో ప్రస్తుతం ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. హైదరాబాద్ ప్రాంతంలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు పెరిగాయి. గత ఏడాది ఫిబ్రవరి నెలలో 5988 ట్రాన్సాక్షన్లు జరిగితే ఈ ఏడాది 2026 6179కి పెరిగాయి. ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపాదికన చూసుకుంటే రెండు శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది 2026, జనవరి నెలలో 4686 యూనిట్లతో పోలిస్తే ఫిబ్రవరి నెల రిజిస్ట్రేషన్లు 32 శాతం పెరిగినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో ఇళ్ల ట్రాన్సాక్షన్లు ప్రైమరీ, సెకండరీ మార్కెట్లో జరుగుతుంటాయి. కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల్లో నేరుగా బిల్డర్ నుంచి కొనే మార్కెట్‌ను ప్రైమరీగా పరిగణిస్తారు. ఈ నివాసాలను తిరిగి అమ్మితే ఒక యజమాని నుంచి మరొక వ్యక్తి కొనుగోలు చేస్తారు. దీన్ని సెకండరీ మార్కెట్ గా గుర్తిస్తారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలతో పాటుగా సంగారెడ్డి జిల్లాలోని కొంత భాగం కూడా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరిధిలోకి వస్తుంది. ఫిబ్రవరి నెలలో మొత్తం 28 రోజులో అయినప్పటికీ రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగినట్లు నివేదిక పేర్కొంది. రిజిస్ట్రేషన్ ట్రాన్సాక్షన్లలో కోటి రూపాయలు అంత కంటే ఎక్కువ విలువైన ఇళ్ల వాటా 18 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 6 శాతం పెరిగాయి. సగటు చదరపు అడుగు విలువ ఏడాది కాలంలో మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాలో 3 శాతం, రంగారెడ్డి జిల్లాలో 6 శాతం, సంగారెడ్డి జిల్లాలో 7 శాతం మేర ధరలు పెరిగాయి. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల సగటు చదరపు అడుగు రూ.4457 గా ఉంది. ఫిబ్రవరి నెలలో రూ.4139 కోట్ల విలువైన ట్రాన్సాక్షన్లు జరిగితే వాటిలో కోటి రూపాయలపై విలువ కలిగిన ఇళ్ల విలువే 48 శాతంగా ఉందిఅధిక విలువ ఉన్న నివాస లావాదేవీలు ఐటీ కేంద్రంగానే అధికంగా జరిగాయి. అత్యధికంగా 3 వేల చదరపు అడుగుల కంటే అధిక వైశాల్యం కలిగినవి ఉన్నాయి. విలువ పరంగా మొదటి నాలుగు ట్రాన్సాన్లు గమనిస్తే నార్సింగిలో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విలువ రూ.8.90 కోట్లు నమోదైంది. ఆ తర్వాత గచ్చిబౌలిలో రూ.7.93 కోట్లు, రాయదుర్గంలో రూ.6.54 కోట్లు, షేక్ పేట్‌లో రూ.6.34 కోట్లతో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ జరిగింది.

నెలల వారీగా చూసుకుంటే హైదరాబాద్ నగరంలో జనవరిలో 2025లో 5464 రిజిస్ట్రేషన్లు జరగగా 2026లో 4686 ఇళ్లు అమ్ముడయ్యాయి. ఇక ఫిబ్రవరి నెలలో 2025లో 5988 యూనిట్లు రిజిస్టర్ కాగా అది ఫిబ్రవరి నెలలో 6179గా నమోదైందివిస్తీర్ణం పరంగా చూసుకుంటే 500 చదరపు అడుగు లోపు ఫ్లాట్లు రిజిస్ట్రేషన్లు 3 శాతం పెరిగాయి, 501–1000 చ.అ.లోపు ఇళ్లు 15 శాతం, 1001–2000లోపు ఇళ్లు 66 శాతం, 2001–3000 చ.అ.లోపు ఇళ్లు 13 శాతం, 3000 పైన ఇళ్లకు 3 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయి. జిల్లాల వారీగా చూస్తే హైదరాబాద్ నెలలో 14 శాతం, మేడ్చల్–మల్కాజిగిరిలో 45 శాతం, రంగారెడ్డిలో 41 శాతం ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి.

# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా






ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.


# 'కెడి డెవిల్' సాంగ్ వివాదం.. డబుల్ మీనింగ్ లిరిక్స్‌పై నెటిజన్ల ఆగ్రహం





"కాదేది బూతుకు అనర్హం" అన్న సినీ కవి మాటలను నిజం చేస్తూ కొందరు సినిమాల్లో బోల్డ్ కంటెంట్ పెంచుతున్నారని విమర్శలు వస్తున్నాయి. తాజాగా కన్నడ పాన్ ఇండియా చిత్రం 'కెడి డెవిల్' నుంచి విడుదలైన 'సర్కే చునర్ తేరి సర్కే' పాట ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పాట హిందీ వెర్షన్‌ను తెలుగు ప్రముఖ గాయని మంగ్లీ ఆలపించారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. ఎందుకంటే ఇదే బ్యానర్ నుంచి త్వరలో 'జన నాయకుడు', 'టాక్సిక్', అలాగే మెగాస్టార్‌తో దర్శకుడు బాబీ కొల్లి చేయబోయే సినిమా కూడా రాబోతున్నాయి. దీంతో 'కెడి డెవిల్'పై కూడా భారీ హైప్ ఏర్పడింది. అయితే తాజాగా విడుదలైన ఈ పాట మాత్రం వివాదానికి కేంద్రంగా మారింది. రకీబ్ ఆలం రాసిన సాహిత్యంలో ఎక్కువగా ద్వందార్థాలు ఉన్నాయని నెటిజన్లు విమర్శిస్తున్నారు. సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్న సంజయ్ దత్‌ని ఉద్దేశించి ఐటెం గర్ల్ నోరా ఫతేహి పాడుతున్నట్టుగా ఈ పాటను చిత్రీకరించారు. బోల్డ్ లిరిక్స్‌తో పాటు చిత్రీకరణ కూడా ఘాటుగా ఉండటంతో ఇది మరింత విమర్శలకు కారణమైంది.ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ పాటపై ట్రోలింగ్ మొదలైంది. ఇలాంటి పాటలను చిన్నపిల్లలు రీల్స్‌లో అనుకరిస్తే బాధ్యత ఎవరిది? అంటూ పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. దీంతో ఈ వివాదం ఇంకా పెద్దదయ్యే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ధృవ్ సర్జా హీరోగా నటించిన ఈ యాక్షన్ డ్రామాకు దర్శకుడు ప్రేమ్ దర్శకత్వం వహించారు. దాదాపు మూడు సంవత్సరాలుగా ఈ సినిమా నిర్మాణంలో ఉంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీని వేసవి సీజన్‌లో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. అయితే గతంలో ధృవ్ సర్జా నటించిన 'మార్టిన్' సినిమా ఘోరంగా విఫలం కావడంతో ఆ ప్రభావం 'కెడి డెవిల్'పై పడిందని బెంగళూరు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్ ప్రస్తుతం పలు సమస్యలతో సతమతమవుతోంది. 'జన నాయకుడు' సినిమా విడుదల తేదీ ఇంకా ఖరారు కాకపోవడం, వడ్డీల భారం పెరగడం, ఓటీటీ డీల్ ఆగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు 'టాక్సిక్' సినిమా కూడా మార్చి నుంచి జూన్‌కు వాయిదా పడింది. ఈ పరిస్థితుల్లో 'కెడి డెవిల్' సాంగ్‌పై వచ్చిన ఈ కొత్త వివాదం ఎంత దూరం వెళ్తుందో చూడాలి.

# సంక్షోభంలో ఉపాధ్యాయ వృత్తి..?



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు క్షీణిస్తున్నాయని నేషనల్ అచీవ్‌మెంట్, పాఠశాలల పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ), ఎస్‌సీఈఆర్‌టీ సర్వేలు తెలుపుతున్నాయి. పీజీఐ ప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి 36 ఉండగా, వాటిలో మన రాష్ట్రం 21వ స్థానంలో నిలిచింది. అభ్యసనా ప్రమాణాల్లో 35వ స్థానంలో ఉన్నది. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రకారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సామర్థ్యం 50 శాతం కంటే తక్కువ ఉన్నది. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలూ కొంచెం అటు ఇటుగా ఉన్నాయని సర్వేల నివేదికలు చెప్తున్నాయి.

విద్యార్థులకు సరైన సామర్థ్యాలు లేకపోవడానికి గల కారణాలు ఏమిటనే అభిప్రాయంతో ఇటీవల పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, యూనిసెఫ్ అధ్యయనం చేశాయి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగిస్తుండటంతో కీలకమైన బోధన సమయాన్ని కోల్పోతున్నారు. దానివల్ల విద్యార్థులకు నష్టం జరుగుతున్నది. పాఠాలు బోధించాల్సిన సమయంలో ఉపాధ్యాయులకు ఫోన్లు వస్తుంటాయి. మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు.. ఇలా ఏదో ఒక డేటా అడుగుతారు. దానివల్ల ఉపాధ్యాయులు బోధన పట్ల ఏకాగ్రతను కోల్పోతున్నారు. అందుకు ప్రభుత్వమే కారణం. ఉపాధ్యాయులు తరగతి గదికే పరిమితమయ్యే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదే. పాఠశాల పనిదినాల్లో తరగతి గదిలో బోధించే పనిలో ఉపాధ్యాయుడు, వారి బోధనను పర్యవేక్షించే విధుల్లో పర్యవేక్షణాధికారి ఉండాలి. కానీ, అలా జరగకపోవడంతో విద్యాపాలన చిన్నాభిన్నమైంది.

'ఉపాధ్యాయులు ఉద్యోగాలు వదిలి వెళ్లిపోతున్నారు– కొందరు మౌనంగా, మరికొందరు ఉద్యోగంలో ఉన్నప్పటికీ మానసికంగా వైదొలుగుతున్నారు. యువతరం అసలు ఉపాధ్యాయులుగా రావాలనే కోరుకోవడం లేదు'– అని విద్యావేత్త, జాతీయ విద్యాపరిశోధన శిక్షణా సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) పూర్వ సంచాలకులు ఎన్.కృష్ణకుమార్ అన్నారు. ఇట్లా ఎందుకు జరుగుతున్నది సిలబస్ పూర్తి చేయాలనే తీవ్ర ఒత్తిడి ఉపాధ్యాయులపై ఉన్నది.

తల్లిదండ్రుల అవాస్తవ అంచనాలు ఒత్తిడిని పెంచుతున్నాయి. సబ్జెక్టులు, పనిభారం పెరిగిపోయాయి. గురుశిష్యుల మధ్య బంధం ఒకప్పుడు విద్యకు గుండెకాయ లాంటిది. కానీ, ఇప్పుడు డేటా, గడువుల కింద అది సమాధి అయిపోయింది. బోధన కంటే డేటా సేకరించి పంపడమే కీలకమైపోయింది. విద్యార్థులు ఇప్పుడు ఉపాధ్యాయులను సేవలందించేవారిగా మాత్రమే చూస్తున్నారు. వారిపై గౌరవమూ తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఒక నిశ్శబ్ద విప్లవం జరుగుతున్నది. అది ఉపాధ్యాయుల మనసుల్లో నెలకొన్న అలసట, నిస్సహాయత, నిరాశలతో కూడినది.

ఉపాధ్యాయులు బోధనకు దూరంగా వలసపోవడాన్ని రెండు దశాబ్దాల కిందటే యునెస్కో గుర్తించింది. అందుకే ఉపాధ్యాయులు ఎటు పోతున్నారంటూ తన అధికార పత్రిక ప్రాస్పెక్ట్స్‌లో విద్యపై జరిగే త్రైమాసిక సమీక్షలో ప్రశ్నించింది.

పాఠశాల తరగతి గది పరిస్థితులకు సంబంధించిన అంశాలను, విద్యార్థి ప్రవర్తనను ప్రభావితం చేసే గృహ వాతావరణం వంటివి ఇందుకు కొన్ని కారణాలైనప్పటికీ, మన దేశంలో ఈ దిశగా అధ్యయనమే జరగలేదు. ఆ క్రమంలోనే యునెస్కో, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, పాఠశాల విద్యాశాఖ మన రాష్ట్రంలో జరిపిన అధ్యయన నివేదికను బయటపెట్టింది.

'తరగతి గదిలో దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది' అన్న విద్యావేత్త కొఠారి ఉపాధ్యాయుల వేతనాలు, పని పరిస్థితులు, పదోన్నతులపై కూడా తన అభిప్రాయాలను సిఫారసుల రూపంలో చెప్పారు. దేశంలోని మిగతా వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తికి అధిక వేతనాలుండాలని, మెరుగైన పదోన్నతి విధానాలుండాలని ఆయన సిఫారసు చేశారు. కానీ, ఆరు దశాబ్దాలైనా

ఉపాధ్యాయుల వేతన వ్యవస్థ మెరుగుపడలేదు సరికదా.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, అవర్ లీ బేస్డ్ పద్ధతిలో అతి తక్కువ జీతాలకు ఉపాధ్యాయుల నియామకాలు జరుగుతున్నాయి. ఇన్ని అవలక్షణాలతో ఉన్న ఉపాధ్యాయ వృత్తిని యువకులు ఎందుకు ఆదరించాలి

ప్రస్తుత డీఈవోలలో బోధనేతర సిబ్బందే ఎక్కువగా ఉన్నారు. పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతను ఉపాధ్యాయులకే అప్పగించాలని, విద్యార్థులతో నేరుగా సంబంధం ఉండే మండల విద్యాధికారి, డిప్యూటీ విద్యాధికారి పోస్టులనూ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని 1992లో సుందరేశన్ ఏకసభ్య కమిటీ సిఫారసు చేసింది. ఈ సిఫారసులను గమనంలోకి తీసుకోవాలి. డీఈవో, జాయింట్ డైరెక్టర్ లాంటి పోస్టుల్లోనూ ఉపాధ్యాయులకు భాగస్వామ్యం లభిస్తే వారు తమకున్న బోధనానుభవం, విద్యాతత్వశాస్త్రం, విద్యామనస్తత్వశాస్త్ర అవగాహనతో పాలనా చర్యలు తీసుకోగలుగుతారు.

విద్యా విధానంలో పరివర్తన తీసుకురావడం అర్హులైన ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుంది. అయితే వారికి సమాజం నుంచి తగిన గౌరవం, సంతృప్తికరమైన వేతనం అందితేనే వారిలో ప్రేరణ సజీవంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాసంస్థలను

అన్నిరకాల వసతులతో అభివృద్ధి చేసి, పటిష్ఠ పర్యవేక్షణతో, జవాబుదారీతనంతో కూడిన ఉన్నత ప్రమాణాల విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాలి. అప్పుడే అందరికీ విద్యాప్రమాణాలతో కూడిన విద్య అందుతుంది.




# నో హెల్మెట్, నో పెట్రోల్

తిరుపతి, : తిరుపతిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు నుండి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి జిల్లా పోలీసులు 'నో హెల్మెట్‌నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేయనున్నారు.జాతీయ రోడ్డు ప్రమాదాల డేటా ప్రకారం దాదాపు 45 శాతం ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనదారుల వల్లే సంభవిస్తున్నాయని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ఈ మరణాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు.వాహనదారుడు, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్లు సరిగ్గా ధరిస్తే ఇలాంటి మరణాలలో 40 శాతం నివారించవచ్చని ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు కుటుంబంపై మానసికంగానే కాకుండా ఆర్థిక భారాన్ని కూడా కలిగిస్తాయన్నారు. దీనికి సంబంధించి, తిరుపతి జిల్లా పోలీసులు జిల్లా అంతటా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. ఇవి డిసెంబర్ 15 వరకు కొనసాగుతాయి.ప్రజలు ఈ నియమాన్ని అర్థం చేసుకోవడానికి, పాటించడానికి మేం తగినంత సమయం ఇస్తున్నాం. రైడర్, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి. తర్వాత, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుం టాం.' అని ఎస్పీ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ పంపుల యజమానులకు ఈ అమలు ప్రణాళిక గురించి ఇప్పటికే సమాచారం అందించారు తిరుపతి పోలీసులు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని, ఈ మేరకు పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఏపీలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. నవంబర్ 5వ తేదీ దాకా సగటున రోజుకు 50 ప్రమాదాలు జరగ్గా.. అందులో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. 53 మంది వరకు క్షతగాత్రులు అవుతున్నారు. వాహనాలు అతివేగంగా వెళ్లడం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో అధిక ప్రమాదాలు ఉన్నాయి. క్లిష్టమైన జిల్లాలుగా కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ గుర్తించింది. మరోవైపు ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో సుమారు 400మంది ప్రాణాలు కోల్పోయారు.



# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

## నాటి పాలకుల దృష్టి లోపం

## సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు

న్యూఢిల్లీ, : బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్తచిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణిం చారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com